మనం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
www.manamepaper.com | శనివారం | 21 | మార్చి | 2026 | పేజీలు : 18



## భద్రాద్రిలో విషాదం..

### గోదావరిలో ఐదుగురు బీటెక్ విద్యార్థులు గల్లంతు



**భద్రాచలం, మార్చి 20(మనం న్యూస్):** భద్రాచలం వద్ద గోదావరి నదిలో మునిగి ఐదుగురు బీటెక్ విద్యార్థులు గల్లంతయ్యారు. ఉగాది సెలవుల సందర్భంగా స్నేహితులతో కలిసి వచ్చిన విద్యార్థులు నదిలో స్నానాలకు దిగగా ప్రమాదం చోటుచేసుకుంది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అమరావతి లోని ఎస్ఆర్ఎంటీ కాలేజీలో బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, భద్రాచలం ప్రాంతానికి చెందిన తమ మిత్రులు అభిరామ్, శ్రీకర్లతో కలిసి ఎటపాక మండలంలోని పురుషోత్తమపట్నం గ్రామ శివారులో ఉన్న, కొల్లిగూడెం ఇసుక ర్యాంప్ సమీపంలోని గోదావరి నది లోకి దిగారు. ఫోటోలు తీసుకుంటూ ఉండగా, ఏడుగురు యువకులు అకస్మాత్తుగా ప్రవాహంలో కొట్టుకుపోయారు. వీరిలో ఇద్దరు ఈత రావడంతో 17లో..

# ఉమ్మడి జిల్లా వాసులకు నిరాశే..

- ప్రధాన ప్రాజెక్టుల పూర్తికి కేటాయింపులు నిల్
- సీతారామ ప్రాజెక్టు పూర్తయ్యేదెన్నడో...
- బడ్జెట్‌పై ప్రతిపక్షాల పెదవి విరుపు
- సంక్షేమ బడ్జెట్ అంటున్న అధికార పక్షం

**ఖమ్మం, మార్చి 20(మనం బ్యూరో):**

రాష్ట్ర బడ్జెట్ ఉమ్మడి జిల్లాకు నిరాశే కలిగించింది. సీతారామ ప్రాజెక్టుకు ప్రత్యేక కేటాయింపులు లేకపోవడంతో ఈ ఏడాది కూడా పూర్తవుతుందన్న ఆశలు ఆవిరయ్యాయి. జిల్లా అవసరాలకు అనుగుణంగా బడ్జెట్ లేదని ప్రతిపక్షాలు పెదవి విరిచాయి. కాంగ్రెస్ మాత్రం జనరంజక బడ్జెట్‌గా అభివర్ణించింది. పూర్తి వివరాలు 17లో



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క మల్లు

# ఉల్లాసంగా..ఉత్సాహంగా..

- అంగరంగ వైభవంగా శ్రేయస్ వన్ సిటీ బ్రోచర్ ఆవిష్కరణ
- ఉర్రూతలూగించిన సునీత సినీ గేయాలు
- సందడి చేసిన సినీ హీరోయిన్ మీనాక్షి చౌదరి



మాట్లాడుతున్న సినీ నటి మీనాక్షి చౌదరి

**ఖమ్మం, మార్చి 20(మనం న్యూస్):**
ఖమ్మం నగరానికి సమీపంలోని వందనం గ్రామం రోడ్డులో గురువారం సాయంత్రం అద్భుతమైన వాతావరణంలో శ్రేయస్ ఫ్యూచర్ సిటీ డెవలపర్స్ ఆధ్వర్యంలో శ్రేయస్ వన్ సిటీ బ్రోచర్ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఖమ్మం నగర అభివృద్ధికి నూతన దిశను సూచించే ఈ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం ఉత్సాహభరితంగా, సందడిగా సాగింది. ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా సినీ ప్రముఖులు హాజరై కార్యక్రమానికి మరింత మెరుగులు 17లో..



కార్యక్రమంలో పాల్గొన్న సినీ గాయని సునీత



మాట్లాడుతున్న శ్రేయాస్ శ్రీనివాస్

# మనం



# ఖమ్మం

ఖమ్మం కార్పొరేషన్- ఖమ్మం అర్బన్ - రఘునాధపాలెం

## ఎస్సీ సంక్షేమానికి 70% నిధుల కోత

### – దళితుల అభివృద్ధి ఒట్టి బూటకం

### – నందిపాటి మనోహర్, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

**ఖమ్మం, మార్చి 20(మనం న్యూస్):** రాష్ట్ర బడ్జెట్లో ఎస్సీ సంక్షేమానికి భారీగా నిధుల కోత విధించడం దళితుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తోందని, గత బడ్జెట్లో రూ.40,232 కోట్లు కేటాయించగా, ఈసారి కేవలం రూ.11,784 కోట్లు మాత్రమే చూపించడం అన్యాయం. ఇది సుమారు 70 శాతం కోత పెట్టిందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. దళితుల అభివృద్ధి పేరుతో మాటలు మాత్రమే చెప్పి, ఆచరణలో మాత్రం ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని



స్పష్టమవుతోందని, గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం 'దళిత బంధు'పేరిట రూ.10 లక్షలు ఇస్తామని చెప్పి అమలు చేయలేకపోయిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 'అంబేద్కర్ ఓవర్సీస్' పథకం ద్వారా రూ.12 లక్షలు ఇస్తామని ప్రకటించినప్పటికీ, బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం దారుణమని ఆయన విమర్శించారు. దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చి, ఇప్పుడు వారి సంక్షేమాన్ని పూర్తిగా పక్కన పెట్టడం బాధాకరమని, దళితుల అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం స్పష్టంగా కనిపిస్తోందని వారు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ను సవరించి కనీసం రూ.50,000 కోట్లు ఎస్సీ సంక్షేమానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా దళితుల నుంచి పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని వారు హెచ్చరించారు.

## ప్రజల విశ్వాసాన్ని విస్మరించిన బడ్జెట్

### ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**ఖమ్మం, మార్చి 20(మనం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా విస్మరించిందని,బీసీలకు మరోసారి మోసం జరిగిందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క 3,24,234 కోట్ల భారీ బడ్జెట్ ను ప్రవేశపెట్టి జనాభాలో 60



శాతానికి పైగా ఉన్న బీసీలకు 5%నిధులు కూడా కేటాయించకపోవడం విచారకరమని ఎంపీ రవిచంద్ర తన ప్రకటనలో పేర్కొన్నారు. సమగ్ర సర్వే సందర్భంగా బీసీల జనాభాను 40లక్షలకు పైగా తగ్గించి చూపడమే కాక, కామారెడ్డిలో ఆర్భాటంగా ప్రకటించిన 42% రిజర్వేషన్లను అమలు చేయడంలో,ప్రతి ఏటా బడ్జెట్లో 20వేల కోట్ల చొప్పున కేటాయిస్తామన్న హామీని కాంగ్రెస్ సర్కార్ నిలబెట్టుకోవడంలో విఫలమైందని ఆయన మండిపడ్డారు. మంత్రిమండలిలో యాదవ,మున్నూరుకాపు,రజక, లంబాడీలకు స్థానం కల్పించకుండా, కార్పొరేషన్ ఛైర్మన్ల నియమాకాలలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని ఎంపీ రవిచంద్ర ఆవేదన వెలిబుచ్చారు. ఎన్నికల సమయంలో యువత ఓట్ల కోసం 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీనిచ్చి నెరవేర్చకపోవడంతో విద్యావంతులైన నిరుద్యోగ యువత తీవ్ర ఆందోళన చెందుతున్నారని చెప్పారు.వృత్తి విద్యా కోర్సులు చదువుతున్న వారి ఫీజు బకాయిలను ప్రభుత్వం చెల్లించకపోవడం, బడ్జెట్లో ఆ ప్రస్తావనే లేకపోవడం శోచనీయమని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం గురించి భట్టి విక్రమార్క తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొనకపోవడం విచారకరమన్నారు.మంత్రివర్గంలోకి వెంటనే ముగ్గురు బీసీలను తీసుకోవాలని,42%రిజర్వేషన్ల అమలునకు పార్లమెంటులో బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన ప్రైవేట్ మెంబర్ బిల్లుకు కాంగ్రెస్ అధిష్టానాన్ని ఒప్పించి కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర వత్తిడి పెంచాల్సిందిగా ఎంపీ వద్దిరాజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.

## నిరాశాజనక బడ్జెట్



### ఖమ్మం జిల్లాకు ప్రత్యేక కేటాయింపులు ఏమీ లేవు

### సందిగ్ధంలో ఆరు గ్యారెంటీల అమలు

### సీతారామ ప్రాజెక్టు ఈ ఏడాదీ పూర్తయ్యే చాన్స్ లేదు

### –సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం, మార్చి 20(మనం న్యూస్):** 2026–27 తెలంగాణ బడ్జెట్ రూ. 3,24,234 కోట్లపై సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్త కేటాయింపుల్లో భాగంగా ఖమ్మం జిల్లాకు దక్కే వాటా తప్ప ప్రత్యేక కేటాయింపులు ఏమీ లేకపోవటంపై మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లాకు చెందిన వారు కావడం, కేబినెట్లో మరో ఇద్దరు మంత్రులు కూడా ఖమ్మం జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండడంతో ఎంతో మేలు జరుగుతుందని ఆశించిన జిల్లా ప్రజానీకాన్ని ఈ బడ్జెట్ పూర్తి నైరాశ్యంలో ముంచిందని నున్నా పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన బడ్జెట్ పై శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసాన్ని సరిదిద్దుతున్నామని ఈ ప్రభుత్వం చెబుతున్నా, ఆచరణలో సంక్షేమం, అభివృద్ధికి ఈ బడ్జెట్ ఏమాత్రం సరిపోదని, ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తోందని విమర్శించారు. తెలంగాణ అప్పుల ఊబిలో కూరుకు పోతున్నా, బడ్జెట్లో సరైన ప్రణాళిక లేదని, భారీ అప్పులపై స్పష్టత లేదని, ఇవి ప్రజలపై భారాన్ని పెంచుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. బడ్జెట్ కేటాయింపులు నామమాత్రంగా ఉన్నాయని, ముఖ్యంగా వ్యవసాయం, సంక్షేమ రంగాలు తీవ్రంగా దెబ్బ తింటాయని, ఇది ప్రగతికి ప్రతిబంధకంగా మారుతుందని అభిప్రాయ పడింది. 'సూపర్ సిక్స్' గ్యారెంటీలపై అనుమానం నెలకొందని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకు బడ్జెట్లో తగినంత నిధులు కేటాయించలేదని, ఇది కేవలం మాయమాటల బడ్జెట్ అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసాన్ని గాడిలో పెడుతున్నామని చెబుతున్నప్పటికీ, ఆశించిన స్థాయిలో మార్పులు లేవని, 2026–27 బడ్జెట్ అంకెలకు మాత్రమే పరిమితమైందని విమర్శించారు. ఖమ్మం జిల్లా ప్రజల ఆకాంక్షలకు, వాస్తవిక అవసరాలకు ఈ బడ్జెట్ ఏమాత్రం అద్దం పట్టడం లేదని, బడ్జెట్ పద్దులు ప్రజలను మోసం చేసే విధంగా ఉన్నాయని విమర్శించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఖమ్మం కార్పొరేషన్ అభివృద్ధికి రూ.196 కోట్లు ప్రతిపాదించారని పేర్కొన్నారు. రవాణా, నీటిపారుదల, సంక్షేమ పథకాలకు రాష్ట్రవ్యాప్తంగా నిధులు కేటాయించినట్లు మంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. బడ్జెట్లో నీటిపారుదల రంగానికి రూ.24వేల కోట్లు కేటాయించినా సీతారామ ప్రాజెక్టుపై ప్రత్యేక ఊసు లేకపోవటంతో ఈ ఏడాది ఆ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యే స్థితి లేదని తెలిపారు. మున్నేరుపై ఆర్సీసీ వాల్ నిర్మాణానికి గత బడ్జెట్లలో రూ.690 కోట్లు కేటాయించారు. అందులో రూ.200 కోట్లకు పైగా ఖర్చు చేసి కొంత మొత్తం పనులు పూర్తి చేశారు. ఈ వర్షాకాలం నాటికి అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రులు చెబుతున్నా దానికి ప్రత్యేక కేటాయింపులు అంటూ ఏమీ లేకపోవడంతో గోడ నిర్మాణం పూర్తవటంపై సందేహాలు నెలకొన్నాయన్నారు. కాంట్రాక్టర్ కూడా బిల్లులు సకాలంలో అందడం లేదని పనులు నిలిపివేసిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. గత బడ్జెట్లో ఖమ్మం బైపాస్ రోడ్ లో మరో వంతెన నిర్మాణానికి రూ. 26 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారని ఇప్పటికీ ఆ బ్రిడ్జి నిర్మాణ ఊసులేదని పేర్కొన్నారు. బడ్జెట్లో నిధులు కేటాయించటం... కేటాయించకపోవడం వృత్తి అంకెల గారడీ తప్ప మరొకటి కాదని విమర్శించారు.

## కండక్టింగ్ ఏకొ బజార్, వర్క్ షాప్ ఆన్ క్లాత్ బాగ్ మేకింగ్

**ఖమ్మం, మార్చి 20(మనం న్యూస్):** తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్- ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి సారథ్యంలో ఇవ్వబడిన షెడ్యూల్ ప్రకారం వివిధ కార్యక్రమాలను ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మంలోని ఎకో క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఎనిమిదవ, తొమ్మిదవ కార్యక్రమాలు అయిన కండక్టింగ్ ఏకొ బజార్, వర్క్ షాప్ ఆన్ క్లాత్ బాగ్ మేకింగ్ లను ది 20 –03 –2026 న ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల యందు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ప్రిన్సిపల్ డాక్టర్ బానోత్ రెడ్డి, ఎకో క్లబ్ కన్వీనర్ డాక్టర్ వి రవిశంకర్, వైస్ ప్రిన్సిపల్ ఏజే రామారావు, మల్లేశం, రామ కుమారస్వామి, సావిత్రి, ప్రొఫెసర్ రమేష్, ప్రొఫెసర్ బొంద్యాలు, డాక్టర్ పి వెంకటేశ్వర్లు, పి శ్రీనివాస్, డాక్టర్ అశోక్, డాక్టర్ చరిత్ర, సూర్యలక్ష్మి, శైలజ, సాగరిక, గాయత్రి, సింధు, రాజేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యా రంగాన్ని విస్మరించిన ప్రభుత్వం

### ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రులు దగ్ధం

**ఖమ్మం, మార్చి 20(మనం న్యూస్):** విద్యారంగ పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనేది ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో విద్యారంగానికి కేటాయించిన నిధులను చూస్తే అర్థమవుతుందని ఇది ముమ్మాటికి విద్యార్థి వ్యతిరేక ప్రభుత్వం మేనని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఖమ్మం శుక్రవారం నాడు ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల




అటానమస్ మందు బడ్జెట్ పత్రను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 8.22% నిధులు కేటాయించడంలోనే విద్యారంగం పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తు శుద్ధి ఉందని తెలిసిందన్నారు ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో డొల్లతనం కనిపిస్తుంది అన్నారు కనీసం విద్యారంగానికి కేటాయించాల్సిన మినిమం బడ్జెట్ను కూడా విద్యారంగని కేటాయించకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎన్నికల మేనిఫెస్టోలో కనీసం 15% నిధులు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఈ సంవత్సరానికి 8.22% మాత్రమే కేటాయించడం దారుణం అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పదివేల కోట్ల పెండింగ్ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ఉంటే రాష్ట్ర ప్రభుత్వ మాత్రం కేవలం పెండింగ్ స్కాలర్ షిప్స్ ఫీజు రీయంబర్స్ 4.343 కోట్లు కేటాయించి చేతులు దులుపుకోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి 1000 కోట్లు చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయానికి 400 కోట్లు కేటాయిస్తే రాష్ట్రంలో ఉన్న మిగతా విశ్వవిద్యాలయాల పరిస్థితి ఏంటని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఉన్నత విశ్వవిద్యాలయాలకు తక్కువ నిధులు. కేటాయించడం తగదు. అన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు. సుమారుగా 5000 కోట్ల రూపాయలను కేటాయిస్తే.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల పరిస్థితి ఏంటి. సంక్షేమ వసతి గృహాలు. కస్తూరిబా ప్రభుత్వ పాఠశాల ఊసే లేదన్నారు డిగ్రీ కళాశాలలు, ఇంటర్నేషనల్ పాఠశాలలు, స్వంత భవనాలు నిధులు లేవు. ఈ నిధులు విద్యా అభివృద్ధి కోసం కాదు ,విద్యా దారిద్ర్యానికి దారి తీస్తాయని అన్నారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 30%అధిక నిధులు కేటాయించి విద్యారంగా అభివృద్ధికి పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని ఆయన కోరారు.. లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ రాష్ట్ర సమితి సభ్యులు మాగం లోకేష్ జిల్లా నాయకులు పవన్ గోపి నరేందర్ సాయి పావని కళావతి శశి హేమ మల్లిక తదితరులు పాల్గొన్నారు...

# గజ్జల వెంకటయ్య ఆశయాలను కొనసాగిస్తాం

## సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను



**తిరుమలాయపాలెం మార్చి 20 (మనం న్యూస్)** తాను నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు ఎర్రజెండాను నమ్ముకుని మండలంలో పార్టీ విస్తరణ కోసం ఎనలేని కృషిచేసిన కామ్రేడ్ గజ్జల వెంకటయ్య ఆశయాలు కొనసాగిస్తామని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పేర్కొన్నారు గురువారం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో కీర్తిశేషులు అమరజీవి కామ్రేడ్ గజ్జల వెంకటయ్య 30 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండలంలో దొరల భూస్వాముల పెత్తందారీ విధానాలకు వ్యతిరేకంగా గ్రామాల్లో ప్రజానీకాన్ని చైతన్యపరిచి ఐక్యం చేసి పార్టీ విస్తరణ కోసం ఎనలేని కృషి చేసిన మహనీయుడు కామ్రేడ్ గజ్జల వెంకటయ్య అని ఆయన తెలిపారు ఈ సందర్భంగా పిండిప్రోలు గ్రామ సర్పంచ్ కామల్ల సువార్త మాట్లాడుతూ కామ్రేడ్ వెంకటయ్య పిండిప్రోలు గ్రామంలోనే కాక మండలంలోని 76 గ్రామాల్లో పార్టీ విస్తరణ కోసం ఎనలేని కృషి చేశారని ఫలితంగానే ఈరోజు నేను పిండిప్రోలు గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలుపొందానంటే ఆయన కృషిని ఆమె తెలిపారు భవిష్యత్ తరాల కోసం ఆయన చేసిన కృషిని ప్రజలకు తెలుపుతూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామని ఆమె తెలిపారు ఆయన త్యాగ ఫలితంగానే నేడు మండలంలో పార్టీ విస్తరణ జరిగిందని ఆమె తెలిపారు ఈ కార్యక్రమం లో కామ్రేడ్ గజ్జల వెంకటయ్య మనవడు గుడివాడ నవీన్ సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను గజ్జల వెంకటయ్య శిష్యుడు సీనియర్ జర్నలిస్ట్ పప్పుల శ్రీనివాసరావు గ్రామ సర్పంచ్ కామల్ల సువార్త మాజీ సర్పంచ్ అంగడి వీరస్వామి మండల కమిటీ సభ్యులు పప్పుల ప్రసాద్ తుళ్లూరు నాగేశ్వరరావు చామకూరి వీరయ్య కామల్ల వీరభద్రం దొండేటి నిర్మలరావు మల్లెబోయిన యాదగిరి రామిండ్ల సుందరయ్య గోపోజి నాగరాజు గుర్రం అప్పయ్య తదితరులు పాల్గొన్నారు



# మనం పాలేరు

కూసుమంచి - నేలకొండపల్లి - ఖమ్మం రూరల్ - తిరుమలాయపాలెం

# బడ్జెట్లో బీసీలకు తీవ్ర అన్యాయం

## గౌడ సంఘం నాయకులు రంగాపురం బాలకృష్ణ గౌడ్



**మార్చి 20 (మనం న్యూస్) :** రూ.3. 24 లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో బీసీలకు కేవలం రూ.12, 511 కోట్ల రూపాయలేనా ?? ఇదేనా కాంగ్రెస్ చెప్పిన సామాజిక న్యాయం? తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో బీసీలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని, రూ.3.24 లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో బీసీలకు కేవలం రూ.12,511 కోట్ల రూపాయలను కేటాయించి బీసీలను తీవ్రమైన అన్యాయానికి గురి చేసిందని గౌడ సంఘం ఖమ్మం జిల్లా బాధ్యులు రంగాపురం బాలకృష్ణ గౌడ్ ఆవేదనను వ్యక్తం చేశారు. బీసీలకు ప్రతి సంవత్సరం 20 వేల కోట్లను కేటాయిస్తామని ఎన్నికల ముందు హామీనిచ్చి నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పి బీసీలను నట్టేట్ట ముంచిందని మండిపడ్డారు. శుక్రవారం అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.3.24 లక్షల కోట్ల బడ్జెట్ లో బీసీలకు కేవలం రూ.12,511 కోట్లు మాత్రమే కేటాయించారని, ఇదెక్కడి సామాజిక న్యాయమని ఆయన ప్రశ్నించారు. జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలకు కేవలం ఇంత తక్కువ బడ్జెట్ ఏ మూలకు సరిపోతుందన్నారు. బీసీ సబ్ ప్లాన్, బీసీ కార్పొరేషన్ల ఊసే లేదని బాలకృష్ణ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# విద్యార్థులు సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

## కాళోజీ పురస్కార గ్రహీత డాక్టర్ రావులపాటి సీతారాం



**నేలకొండపల్లి, మార్చి 20 (మనం న్యూస్) :** విద్యార్థులు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని ఎస్సార్&బిజిఎన్నార్ డిగ్రీ కళాశాల తెలుగు విభాగ విశ్రాంత అధ్యాపకులు, కవి, విమర్శకులు, ప్రజాకవి కాళోజీ నారాయణరావు పురస్కార గ్రహీత డాక్టర్ రావులపాటి సీతారాం అన్నారు. నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్-ఎస్ విభాగం గువ్వలగూడెంలో ఈనెల 17 నుంచి నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాన్ని ఆయన శుక్రవారం సందర్శించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. జాతీయ సేవా పథకం యొక్క ఆవిర్భావం, ఆవశ్యకత నేటి ఆధునిక సమాజంలో విద్యార్థుల విలువల గురించి తెలియ జేశారు. విద్యార్థులు సామాజిక సేవలో బాధ్యతగా ప్రవర్తించినప్పుడే నాయకత్వ లక్షణాలు సంతరించుకుంటారని పేర్కొన్నారు. యువత సామాజిక స్పృహతో పని చేస్తే సమాజంలో మార్పును తీసుకురావచ్చన్నారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలని సూచించారు. సమాజంలో నిజమైన గుర్తింపు నిస్వార్థ సేవ ద్వారానే లభిస్తుందన్నారు. మనకోసం కాకుండా సమాజం కోసం పనిచేసే తత్వాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ కె.ఎస్.రామారావు, గ్రామ సర్పంచ్ శ్రీమతి రావెళ్ల జ్యోతి, నేలకొండపల్లి డిగ్రీ కళాశాల




ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. వెంకటేశ్వర రెడ్డి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.రమేష్, ఇతర అధ్యాపక బృందం, అధ్యాపకేతర సిబ్బంది, వాలంటీర్లు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

**శ్రమదానం చేసిన వాలంటీర్లు**

శుక్రవారం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గువ్వలగూడెం గ్రామంలోని వాటర్ ట్యాంక్ సమీపంలో ఉన్న ప్లాస్టిక్, చెత్తను శుభ్రం చేసి శ్రమదానం నిర్వహించారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా రామ సహాయం హరిత రెడ్డి



**తిరుమలాయపాలెం మార్చి 20 (మనం న్యూస్)** కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తిరుమలాయపాలెం మండలం మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కీర్తిశేషులు భవన సుందర్ రెడ్డి కుమారుడైన ప్రముఖ న్యాయవాది రామసహాయం అరవింద రెడ్డి సతీమణి బచ్చోడు మాజీ సర్పంచ్ రామసహాయం హరిత రెడ్డి కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు ఈ మేరకు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గురువారం ఆదేశాలు జారీ చేశారు ఎన్నో ఏళ్లుగా తన మామ భర్త కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేయడం వల్ల నేడు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపిక పట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల్ల ప్రతాప్ వనవాసం నరేందర్ రెడ్డి బచ్చోడు సర్పంచ్ నందిపాటి మల్లికార్జున్ సుబ్లేడ్ మాజీ సర్పంచ్ మండది ఇజ్రాయిల్ పల్లె మల్లయ్య లంజపల్లి శ్రీనివాస్ షేక్ కరీం గూడూరు ఉపేందర్ నల్లబెల్లి లింగన్న బోడ సుదర్శన్ షేక్ నజీర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# వ్యవసాయ శాఖలో అవ్యవస్థలు.. రైతులకు ఇబ్బందులు

**తిరుమలాయపాలెం మార్చి 20 (మనం న్యూస్)** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో వ్యవసాయ కార్యాలయం లో తీవ్రమైన అవ్యవస్థలు నెలకొన్నాయి. కార్యాలయంలో కనీస సిబ్బంది లేకపోవడం తో రైతులకు అవసరమైన సేవలు సక్రమంగా అందడం లేదు.మండలం లోమొత్తం 40గ్రామ పంచాయతీలు 25 రెవిన్యూ గ్రామాలు మొత్తం 20,964మంది రైతు, ఎనిమిది క్లస్టర్లు ఉండగా, కేవలం ఏడుగురు ఏఈవోలు (అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్) మాత్రమే పనిచేస్తున్నారు. వీరిపైనే అన్ని బాధ్యతలు పడడం తో రైతులకు సమయానికి సేవలు అందించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇంకా కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్, ఆఫీస్ బాయ్, కనీస వాచ్ మెన్ కూడా లేకపోవడం గమనార్హం. ఫైళ్ల నిర్వహణ నుండి రైతుల సమస్యల పరిష్కారం వరకు అన్ని పనులు ఈ ఏడుగురు ఏఈవోల పైనే మోపబడుతున్నాయి. అధికారులు కార్యాలయంలో అందుబాటు లో లేకపోవడం కూడా రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. అధికారులు ఎక్కడికి వెళ్లారో తెలియజేసే సరైన వ్యవస్థ లేకపోవడంతో రైతులు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. మండల రైతాంగం ఎదుర్కొంటున్న పంట సమస్యలు, సబ్సిడీలు, సాంకేతిక సలహాలు వంటి కీలక అంశాలు ఇలా ఆలస్యమవుతుండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



**రైతుల ప్రశ్నలు**

ఇలాంటి పరిస్థితుల్లో రైతుల సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయి?

కనీస మౌలిక వసతులు కూడా లేకపోతే శాఖ ఎలా పనిచేస్తుంది?

రైతుల డిమాండ్లు తక్షణమే ఖాళీ పోస్టులను భర్తీ చేసి, కార్యాలయానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే అధికారుల హాజరు, పని విధానంపై పర్యవేక్షణ పెంచాలని కోరుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా ఉన్నం రాజశేఖర్



**తిరుమలాయపాలెం మార్చి 20 (మనం న్యూస్)** కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం మాజీ సర్పంచ్ ఉన్నం సత్యనారాయణ కుమారుడైన ఉన్నం రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు ఈ మేరకు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గురువారం ఆదేశాలు జారీ చేశారు కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేయడం వల్ల గ్రామంలో ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు సొంత ఖర్చులతో గ్రామాభివృద్ధికి తోడ్పాటు నందించి గ్రామంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో దళిత మహిళను భారీ మెజారిటీతో గెలిపించుకొని మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు నిత్యం పనిచేస్తున్న ఉన్నం రాజశేఖర్ ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి నేడు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా ఎంపిక పట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ బోడ మంగీలాల్ నాయక్ చామకూరి శ్రీనివాస్ పొట్ల కిరణ్ కుమార్ మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల్ల ప్రతాప్ వనవాసం నరేందర్ రెడ్డి బచ్చోడు సర్పంచ్ నందిపాటి మల్లికార్జున్ సుబ్లేడ్ మాజీ సర్పంచ్ మండది ఇజ్రాయిల్ గుగులోత్ మోహన్ పల్లె మల్లయ్య లంజపల్లి శ్రీనివాస్ షేక్ కరీం గూడూరు ఉపేందర్ నల్లబెల్లి లింగన్న బోడ సుదర్శన్ షేక్ నజీర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

మనం



# వైరా

వైరా - కారేపల్లి - కొణిజర్ల - ఏన్కూరు - జూలూరుపాడు

## గ్రామీణ మహిళల అభివృద్ధియే లక్ష్యం

### తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ కె ప్రతాపరెడ్డి



**వైరా, మార్చి 20 (మనం న్యూస్) :** గ్రామీణ ప్రాంత ప్రజలకు రైతులకు మహిళా సంఘాలకు రుణాలు అందించి వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దటమే తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఉద్దేశమని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ కె ప్రతాపరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ బ్రాహ్మణపల్లి లో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్‌ను సంస్థ చైర్మన్ కే ప్రతాపరెడ్డి రీజనల్ మేనేజర్ ప్రసన్నకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళా సంఘాలకు రైతులకు ఐదు కోట్ల రూపాయల విలువైన రుణాలు పంపిణీ చేశారు. ముందుగా బ్యాంకు ప్రారంభ సందర్భంగా గ్రామీణ బ్యాంక్ చైర్మన్ ప్రతాపరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ గ్రామీణ ప్రాంత ప్రజలకు రైతులకు మహిళా సంఘాలకు రుణాలు అందజేసి ఆర్థిక చేయూతనందిస్తుందని తెలిపారు. బ్యాంకు ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకొని లాభాలు గడించాలని కోరారు. మహిళా సంఘాలకు రైతులకు గృహ నిర్మాణాలకు తక్కువ వడ్డీతో రుణాలు అందిస్తుందని తెలిపారు. పిక్స్ డిపాజిట్ చేసేవారికి అన్ని బ్యాంకులు కంటే ఎక్కువ వడ్డీని అందిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో 933 తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖలు కలిగి 80. వేల కోట్ల టర్నోవర్ తో లావాదేవీలు నడుస్తున్నాయని తెలిపారు. చిరువ్యాపారుల నుంచి పారిశ్రామికవేత్తల వరకు తక్కువ వడ్డీతో రుణాలు అందిస్తున్నామని తెలిపారు. గ్రామీణ బ్యాంకులను నూతన టెక్నాలజీతో ఆధునికరిస్తున్నామని ఖాతాదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బ్యాంకు లావాదేవీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ ఏ ప్రసన్నకుమార్, చీఫ్ మేనేజర్ పి సూరి రెడ్డి, సీనియర్ మేనేజర్ ప్రకాష్, బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్, హబ్ మేనేజర్ సంపత్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలి

### 8వ వార్డు కౌన్సిలర్ చిలక చిన్న కోటయ్య



**వైరా, మార్చి 20 (మనం న్యూస్) :** ప్రతి ముస్లిం కుటుంబం రంజాన్ పండుగను ఎంతో ఆనందంగా సంతోషాలతో జరుపుకోవాలని వైరా మున్సిపాలిటీ ఎనిమిదో వార్డు కౌన్సిలర్ చిలక చిన్న కోటయ్య ఆకాంక్షించారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఎనిమిదో వార్డులోని ముస్లిం కుటుంబాలకు ఇఫ్తార్ విందు కార్యక్రమం శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎనిమిదో వార్డు కౌన్సిలర్ చిలక కోటయ్య ముస్లిం కుటుంబాల్లోనే సోదరీ సోదరీమణులందరికీ.. రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడిపూడి కాలనీ మసీదు కమిటీ సభ్యులు, ఎనిమిదో వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వల్లూరి పట్టాభి



**తిరుమలాయపాలెం మార్చి 20 (మనం న్యూస్)** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గాన్ని ప్రకటిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నిస్వార్థ సేవాభావంతో పార్టీకి ఎన్నో సంవత్సరాలుగా కృషి చేస్తున్న సీనియర్ నాయకుడు వల్లూరి పట్టాభి రెడ్డి ని జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా ములుకూరి శ్రీనివాసరెడ్డి, సురేందర్ రెడ్డి, గుండా రఘురామ్ రెడ్డి, కొత్తపల్లి భుజంగ రెడ్డి, వెంకట్ రెడ్డి, పానుగంటి పుల్లారెడ్డి అభినందనలు తెలిపారు. వల్లూరి పట్టాభి రెడ్డి నియామకం ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి కొత్త ఊపిరి నింపుతుందని, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ పట్ల ఆయన అంకితభావం, నాయకత్వ నైపుణ్యం జిల్లా రాజకీయాల్లో కీలక మార్పులు తీసుకువస్తాయని పేర్కొన్నారు. ఇంకా పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ, పార్టీ బలోపేతానికి కలిసి పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

### ఎం ఈ ఓ చలపతిరావు



**నేలకొండపల్లి, మార్చి 20 (మనం న్యూస్):** నేలకొండపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మంగాపురం తండా వార్షికోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని, విద్యా బోధన విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని నేలకొండపల్లి ఎంఈఓ చలపతిరావు అన్నారు. శుక్రవారం ఫేర్వెల్ పార్టీని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఆనందరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇలాంటి వార్షికోత్సవాలు మరెన్నో జరుపుకోవాలని, అలాగే విద్యార్థులు అత్యున్నత విద్యాభ్యాసం కొనసాగించి మంగాపురానికి వన్నె తేవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డి అశోక్ రాణి ఉపసర్పంచ్ డి నాగరాజు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరేందర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు రాధాకృష్ణ, ఉపాధ్యాయులు వెంగళరావు, ఉపేందర్, దశావత్ పాల్గొన్నారు.

## అటవీశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పిచ్చుకల దినోత్సవ ర్యాలీ



**కారేపల్లి, మార్చి20 (మనం న్యూస్) :** ప్రపంచ పిచ్చుకల దినోత్సవం పురస్కరించుకుని కారేపల్లి ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఏడాది "పిచ్చుకలకు అనుకూలమైన నగరాలు మరియు సమాజాలను సృష్టించడం" అనే ఇతివృత్తంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ.. ప్రస్తుతం అంతరించిపోతున్న పక్షి జాతులలో పిచ్చుకలు ప్రధానమైనవని ప్రకృతి సమతుల్యతలో పిచ్చుకల పాత్ర కీలకమని, వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని గుర్తు చేశారు. వేసవి కాలం దృష్ట్యా పిచ్చుకల దాహాన్ని, ఆకలిని తీర్చడానికి ప్రతి ఒక్కరూ తమ ఇంటి బయట, డాబాల పైన చిన్న పాత్రలలో నీటిని, చిరుధాన్యాలను ఉంచాలని కోరారు. మన చుట్టూ ఉన్న పిచ్చుకలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం ద్వారా వాటి జీవనానికి అండగా నిలవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎపిఫ్రోడైటస్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ డిచక్రవర్తి, పికిషోర్ కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ ఉష, పద్మ ,సైదా, గాంధీ, పుష్పలత, నాగరాజు, శ్రీకాంత్, రమేష్, చందర్, సిద్ధ రావు, కవిత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణానికి ఘన ఏర్పాట్లు



**కారేపల్లి, మార్చి20 (మనం న్యూస్) :** సింగరేణి మండల పరిధిలోని కొత్తూరుతండా గ్రామంలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించనున్న కళ్యాణ మహోత్సవ గోడపత్రికలను శుక్రవారం ఆవిష్కరించారు. ఆలయ అర్చకులు రవీందర్, సురేష్ స్వామీజీల ఆధ్వర్యంలో గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈ నెల 27న శ్రీరామనవమి వేడుకలను వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్చకులు రవీందర్ స్వామి మాట్లాడుతూ దేవాలయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి కొండ కింది వేణుగోపాల చార్యులు ఆధ్వర్యంలో ఉదయం ధ్వజా రోహణం నుంచి సాయంత్రం ఊరేగింపు వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించబడుతాయని అన్నారు. భక్తుల సహకారంతో అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కళ్యాణాన్ని దర్శించుకోవాలని కోరారు. సర్పంచ్ భానోత్ పద్మ రూప్ల నాయక్, ఉపసర్పంచ్ స్వర్ణలత, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## కోటమైసమ్మ ఆలయంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు

### దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం



**కారేపల్లి, మార్చి 20 (మనం న్యూస్):** సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లిలో కొలువై ఉన్న శ్రీ కోట మైసమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం పవిత్ర బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. బ్రహ్మశ్రీ వేద పండితులు కొనమంచలి ఫణి కుమార్ శర్మ ఆధ్వర్యంలో మొదటిరోజు అమ్మవారికి గణపతి పూజ, పుణ్యావచనం పంచగవ్య, ప్రాసనమహో, మృత్యుంజయ, అమృత పాశుపతం, హోమం నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు, విజయలక్ష్మి దంపతులు ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలను తిలకించటానికి సమీప గ్రామాల నుండి భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. అదేవిధంగా దేవస్థానం నందు మొదటి రోజు అన్నదాన కార్యక్రమాన్ని సుమారు వెయ్యి మంది భక్తులు అన్నప్రసాద కార్యక్రమములో పాల్గొన్నారు.

**ఘనంగా అన్నదాన కార్యక్రమం:**

తొలిరోజు అన్నదాతలుగా రావుస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్లు రవి, కల్పన కాకతీయ హాస్పిటల్ దండ రామచందర్‌లు వ్యవహరించారు. కార్యక్రమ కన్వీనర్ గా తాటిపల్లి సుబ్బారావు, ఏలుగురు మధుబాబు, సైఫా రాజశేఖర్, గందే సురేష్, చందా చక్రధర్, నూక ఆనందరావు, అరవపల్లి రాధాకృష్ణ, ఆలయ ఈవో కందికొండ వేణుగోపాల చార్యులు, ఆలయ సిబ్బంది పగడాల మోహన్ కృష్ణ, అర్చకులు కైలాసశర్మ, తదితరులు పాల్గొన్నారు.

# అందరీ శ్రేయస్సు కోరేలా తెలంగాణ బడ్జెట్



**ఎర్రుపాలెం, మార్చి 20 (మనం న్యూస్)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజల శ్రేయస్సుతో కూడిన ప్రజా పాలన నడుస్తోంది ఇక్కడ ప్రజలకు ఏమి కావాలో అదే సమకూర్చి వారి కోసమే నిర్వహించేడి ఇందిరమ్మ రాజ్యం ఇది.అందుకు చక్కటి ఉదాహరణ మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ బడ్జెట్ ఉంది అన్నారు. బడ్జెట్లో ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ జీవిత భీమ,ఐదు లక్షల రూపాయల పథకం ప్రతి మహిళకు ఇందిరమ్మ ఆభయహస్తం పింఛన్ ప్రతి ఇంటికి ఉచ్చిత కరంట్,ప్రతి మహిళకు ఉచ్చిత బస్సు సౌకర్యం ప్రతి రైతుకు రైతు భరోసా సన్నరకాల సబ్ సీడి పంటలకు భీమ యువతకు రాజీవ్ వికాస్ మైనార్టీ సంక్షేమం,బిసి యస్సీ,యస్టీ కులాల ఆర్థిక వృద్ధి ఇవి కాక మరేన్నో,ప్రజా ప్రభుత్వంలో ప్రజాయుక్తా పథకాలు మండల కాంగ్రెస్ మీడియా అధ్యక్షులు మల్లేల.లక్ష్మణరావు హార్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు ప్రత్యేక కృతజ్ఞతలు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి

**ఎర్రుపాలెం,మార్చి 20 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అనుచరుడు ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేస్తున్న వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమించడంపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.అదేవిధంగా ఎర్రుపాలెం మండలానికి చెందిన వారిని జిల్లా కమిటీలో ప్రధాన కార్యదర్శిగా కంచర్ల వెంకట నరసయ్య ను,కార్యదర్శిగా సగ్గుర్తి వెంకటనారాయణ ను,ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా యన్నం లక్ష్మీను నియమించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్ కి,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణకి ప్రత్యేక ధన్యవాదాలను ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ తరఫున మరియు ఎర్రుపాలెం మండలం ప్రజల తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసినట్లు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలిపారు.



# చిట్టీల పాటల నిర్వాహ కుడుపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**ఏర్రుపాలెం, మార్చి 20 (మనం న్యూస్) :** మండల పరిధిలోని జమలాపురం గ్రామానికి చెందిన చిట్టి పాటల వ్యాపారి కొర్లకంటి రామచందర్రావు చిట్టీ పాటలు నిర్వహిస్తూ తాము కట్టిన డబ్బులు ఇవ్వకుండా తమను మోసం చేశాడని బాధితులు శుక్రవారం ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్లో ఎస్సై రమేష్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. ముందుగా బాధితులు అందరూ జమలాపురం లోని రామచంద్ర రావు ఇంటి ఎదుట రోడ్డుపై పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఎర్రుపాలెం పోలీసులు వచ్చి బాధితులతో మాట్లాడారు. ఎస్సై రమేష్ కుమార్ తెలిపిన వివరాలు జమలాపురం గ్రామానికి చెందిన చిట్టి పాటల నిర్వాహకుడు కొర్ల కంటి రామచంద్రారావు గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో చిట్టి పాటలు నిర్వహిస్తున్నారని గత కొన్ని నెలలుగా చిట్టీలు పాడుకున్న వారికి డబ్బులు ఇవ్వకుండా తిరుగుతున్నాడని బాధితులు ఫిర్యాదు చేశారని తెలిపారు. జమలాపురం చుట్టుప్రక్కల గ్రామాల సుమారు 90 మంది వ్యక్తుల ద్వారా సుమారు మూడు కోట్లు పైగా నగదు తీసుకొని వారికి అందుబాటులో లేకుండా పారిపోయాడని వెంటనే రామచంద్రరావు ఆచూకీ కనిపెట్టి తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారని ఎస్ఐ తెలిపారు.



# 25 వేల నగదు పోగొట్టుకున్న వృద్ధురాలు

## పోగొట్టుకున్న నగదును తిరిగి అప్పగించిన సీఐ దోమల రమేష్

**మధిర, మార్చి 20 (మనం న్యూస్) :** మధిర పట్టణం ఎస్సీ కాలనీకి చెందిన దారమల్ల కనకమ్మ(70) శుక్రవారం ఉదయం పట్టణంలోని ఆకృతి వస్త్ర దుకాణం సమీపంలోని ఓ కొట్టు వద్ద టీ తాగేందుకు వెళ్లి తిరిగి వెళ్ళిపోయింది. తను వెంట తీసుకొచ్చుకున్న రూ.25వేల నగదు పోగొట్టుకుంది. ఈ విషయాన్ని గుర్తించి టీ షాపు వద్ద కు వచ్చి విచారించినప్పటికి డబ్బులు దొరకలేదు. దీంతో మధిర పట్టణ సిఐ దోమల రమేష్ కు ఫిర్యాదు చేయడంతో స్పందించిన ఆయన బ్లూకోట్ సిబ్బంది బాణావత్ కొండ, హోంగార్డ్ మధు తక్షణమే స్పందించి సిసి కెమెరా ఫుటేజ్ ల ఆధారంగా వృద్ధురాలు పోగొట్టుకున్న నగదు రోడ్డుపై పడి ఉండగా తీసుకున్న వ్యక్తిని గుర్తించి సదరు నగదును తీసుకువచ్చి పోలీస్ స్టేషన్లో వృద్ధురాలు కనకమ్మకు సీఐ దోమల రమేష్, ఎస్సై నవిత, బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ కొండ ,హోంగార్డ్ మధు లతో కలిసి అప్పగించారు. వృద్ధురాలు పోగొట్టుకున్న నగదును తక్షణమే స్పందించి రికవరీ చేసిన కానిస్టేబుల్ లను సీఐ అభినందించారు




# ముదిగొండలో రైతులకు వ్యవసాయ యంత్రాలు పంపిణీ

**ముదిగొండ మార్చి 20 (మనం న్యూస్) :**
ముదిగొండ మండలంలో వ్యవసాయ యంత్రికరణ పథకం కింద రైతులకు శుక్రవారం వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు టైవాన్ స్ప్రేయర్లు, బ్రష్ కటర్లు, రోటోవేటర్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏ.ఏం.సి చైర్మన్, ముదిగొండ సర్పంచ్, ఏ.ఓ. ఏ.ఈ.ఓ.లు మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.అధికారులు రైతులకు యంత్రాల వినియోగంపై సూచనలు ఇచ్చారు. ఈ పథకం ద్వారా రైతులకు వ్యవసాయ పనులు సులభతరం అవుతాయని తెలిపారు.



మనం
జనం కోసం అక్షర యజ్ఞం.



# మధిర

మధిర - ఎర్రుపాలెం - బోనకల్- చింతకాని - ముదిగొండ

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా రామారావు ఎన్నిక అభినందనీయం
### సూర్యదేవర కోటేశ్వరరావు



**మధిర టౌన్, మార్చి20 (మనం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా మధిర మండలంలోని కృష్టాపురం గ్రామానికి చెందిన ఆ గ్రామం మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు ఎన్నికయ్యారు. రామారావు పార్టీలో నూతన పదవి పొందిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు రామారావుకి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.మీ కష్టానికి, పార్టీకి మీరు అందిస్తున్న సేవలకు తగిన గుర్తింపు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కల్పించారని అన్నారు.ఈ బాధ్యతతో ప్రజలకు మరింత సేవ చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నాము.

## స్నేహశీలి, నిరాడంబరుడు, రాజకీయ చాణక్యుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి



**ఎర్రుపాలెం, మార్చి 20 (మనం న్యూస్) :** వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి గత 13 సంవత్సరాలు గా ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృదికి అహర్నసలు పాటుపడటం జరిగింది మన లెజెండ్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి నమ్మిన బంటు గా ఉంటూ కాంగ్రెస్ పార్టీ కి ఆయన చేసిన సేవలకు గుర్తుగా ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు గా నియమించిన సందర్భముగా బుచ్చిరెడ్డిపాలెం గ్రామ కాంగ్రెస్ పార్టీ తరుపున చిన్న సత్కారం చేయటం జరిగింది ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ జంగా ప్రసాద్ రెడ్డి శీలం సాంబశివరెడ్డి సుంకర శేషాచారి దేశం కొండా రెడ్డి వేమీరెడ్డి కృష్ణా రెడ్డి గుజ్జుల శ్రీనివాస రెడ్డి పగిడి పెల్లి బాలరాజు పెసరమల్లి గాబ్రియేల్,తోటపల్లి పెద్ద రత్తయ్య,ఈ కార్యక్రమం లో పాల్గొనటం జరిగింది

## మార్క్‌ఫెడ్ కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసీ ఛైర్మన్ అంబటి



**మధిర, మార్చి 20 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పిఎసిఎస్ చింతకాని అధ్యర్యంలో చింతకాని లో మక్క కొనుగోలు కొరకు మార్క్ ఫెడ్ కేంద్రం ఏర్పాటు చేశారు. మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రాన్ని మత్కేపల్లి ఏఎంసి చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు శుక్రవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ కిలారు మనోహర్, కిసాన్ సెల్ బాద్యులు కొప్పుల గోవిందరావు, ఏవో మనసా,్రాూజూ పిఎసిఎస్ సీఈవో శ్రీనివాస్, ఏఎంసి ఖమ్మం మాజీ వైస్ చైర్మన్ మాడుపల్లి భాస్కర్, ఐక్య రైతు సంఘం నాయకులు కోలేటి నాగేశ్వరావు, మక్క రైతు సంఘం మండలం అధ్యక్షులు కూచిపూడి విజయ్, కార్యదర్శి నాగయ్య నారపోగు,ఉపాధ్యక్షులు మోహన్ రావు పోలూరి,సహాయ కార్యదర్శి ప్రసాద్, ఏఎంసీ డైరెక్టర్ ఖాజీ, మజీద్, నాగేశ్వరావు, రామారావు, రైతు సంఘం కోశాధికారి వెంకటేశ్వర్లు,పెద్దలు, నాయకులు, వివిధ గ్రామల నుండి రైతులు, పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

మనం




# సత్తుపల్లి

సత్తుపల్లి - వేంసూరు - పెనుబల్లి - కల్లూరు - తల్లాడ

# నకిలీ వరి విత్తనాల కలకలం..

## సత్తుపల్లి పట్టణంలో నకిలీ వరి విత్తనాల వ్యవహారం

### ఆలస్యంగా వెలుగులోకి

**సత్తుపల్లి రూరల్ మార్చి 20, (మనం న్యూస్) :** సత్తుపల్లి పట్టణంలో నకిలీ వరి విత్తనాల వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సత్తుపల్లి మండలం గౌరిగూడెం, భీమవరం, సిద్ధారం, రేజర్ల, గ్రామాలకు చెందిన రైతులు సత్తుపల్లి పట్టణంలో శ్రీరామ్ సీడ్స్ డీలర్, కడవకొల్లు ప్రసాద్ వెంకటరమణ సీడ్స్ షాపు నందు గత ఏడాది నవంబర్ 2025 నందు సుమారు 400 బస్తాలు శ్రీరామ్ సీడ్స్ ఆర్ ఎన్ ఆర్ 15048 (తెలంగాణ సోనా రకం) పేరుతోనే వరి విత్తనాలను సిద్ధారం, గౌరీ గూడెం, భీమవరం, రేజర్ల, గ్రామాలకు చెందిన రైతులకు పైన తెలిపిన రకం వరి విత్తనాలు అమ్మారు. కొంతమంది రైతులు సుమారు 400 ఎకరాలలో ఆ వరి విత్తనాలు సాగు చేశారు. రబీ సీజన్ వరి పంట ఈనిన సమయానికి వరి




కంకిలో 60% శాతం పైగా తాలు గింజలు ఉన్నట్లు గుర్తించిన రైతులు స్థానిక వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేశారు. కాగా వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించారు. దీంతో రైతులు ఎకరానికి రూ.30 నుంచి రూ.35.వేలు రూపాయలు ఖర్చు చేయగా నకిలీ వరి విత్తనాలు అమ్మి మమ్ములను మోసం చేసిన వెంకటరమణ సీడ్స్ షాపు యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నష్టపోయిన పంటకు పంట నష్టపరిహారం ఇప్పించాలని ప్రభుత్వాన్ని రైతులు కోరారు.

# నూతనకల్లులో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య..

**తల్లాడ, మార్చి 20 (మనం న్యూస్) :** తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామంలో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య శుక్రవారం పర్యటించారు. గ్రామానికి చెందిన నారపోగు జమలయ్య అల్లుడు, మాజీ వార్డ్ మెంబర్ రుక్మిణి భర్త పమ్మి రాజ్ కమల్ ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న



ఆయన ఆ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, కార్యదర్శి దుగ్గిదేవర వెంకట లాల్, గరిడేపల్లి వెంకటేశ్వరరావు, నూతనకల్ మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, వైరా మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ శెట్టిపల్లి లక్ష్మణరావు, ఎస్సీ సెల్ బలవంతపు లోకేష్ రావు, వార్డు నెంబర్ కిన్నెర కృష్ణ, తేలపుట కృష్ణ పాల్గొన్నారు.

# పార్టీలో నాకు అన్యాయం.. కేవీ

**తల్లాడ, మార్చి 20 (మనం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీలో తనకు అన్యాయం జరిగిందని ఆ పార్టీ ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు కోసూరు వెంకటేశ్వర్లు (లోకల్ కేవీ) ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతరం పార్టీకి అండగా పనిచేసిన తనకు సముచిత స్థానం దక్కలేదని, పార్టీ పదవి దక్కకపోగా ఉన్న పదవి కూడా తీసేసారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ద్వారా పార్టీ పెద్దలకు తెలియజేశారు. భారీగా సభ్యత్వాలను చేర్పించిన తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.





# ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ నేత గణేషుల రవి..

**తల్లాడ, మార్చి 20 (మనం న్యూస్) :** రంజాన్ పర్వదినం సందర్భంగా తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామంలో షేక్ ఖాజీమియా ఇంటి వద్ద ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గణేశుని రవి హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మతసావరాస్యానికి ప్రతీక రంజాన్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాగులు మిరా, పాషా షరీఫ్, అక్బర్, ఫకీర్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

## అన్నారుగూడెం ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు..

**తల్లాడ, మార్చి 20 (మనం న్యూస్):** రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు తల్లాడ మండలం అన్నారుగూడెం ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ) శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ నెల రోజులు పాటు ముస్లిం సోదరులు కటోర ఉపవాస దీక్షలు చేపట్టి పండుగను ఆనందంగా జరుపుకోవడం సంతోషక రమన్నారు. ఇటువంటివి మతసామరస్యానికి ప్రతీకగా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



# కాంగ్రెస్ బడ్జెట్ నిరుపేదల పక్షపాతి బడ్జెట్

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు

**మధిర, మార్చి 20 (మనం న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థ పునర్జీవనానికి పునాది వేసిందని ఆనందని వ్యక్తం చేశారు ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు. రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోవడం పై దృష్టి పెట్టారని అందుకే డాంబికాలకు పోకుండా వాస్తవిక దృక్పథంతో బడ్జెట్ ను రూపొందించారని పేర్కొన్నారు.ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ శాఖ కు 23,179 కోట్ల రూపాయలు, విద్యుత్ శాఖ కు 21,285 కోట్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు రు 7,430 కోట్లు, రాజీవ్ విద్య వికాస్ నికి రు 6000 వేల కోట్లు, వైద్య ఆరోగ్య శాఖ కు 13,674 కోట్లు ఎస్సీ, ఎస్టీ బీసీల సంక్షేమానికి పెద్ద యెత్తున నిధులు కేటాయించిన ప్రభుత్వం, 6 గ్యారంటీల అమలుకు పద్దులో



అధిక మొత్తం కేటాయించారన్నారు.ముఖ్యంగా పేద ప్రజలకు అండగా ఉండే విధంగా ఉందన్నారు అంతేకాకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా రూపుదిద్దుతుందని తెలిపారు.

# ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన అడపా అనిల్ చౌదరి..

**తల్లాడ, మార్చి 20 (మనం న్యూస్) :** తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామంలో నూతనంగా ఇందిరమ్మ ఇంటిని కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు అడపా అనిల్ చౌదరి శుక్రవారం ప్రారంభించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు కొమ్మన బోయిన ప్రసాద్ గృహ ప్రవేశ మహోత్సవంలో ఆయన పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విలాసాగరపు తనీష్ కుమార్ నిహాల్ కి పంచ కట్టు











వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వీరబాబు ముదిరాజ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు కళ్యాణపు వెంకటయ్య పాల్గొన్నారు.

# వాడపల్లి కి డీలక్స్ బస్సు ప్రారంభం

**ఖమ్మం, మార్చి 20(మనం న్యూస్):** భక్తుల కోరిక మేరకు ఖమ్మం నూతన బస్టాండ్ నుండి వాడపల్లి వరకు డీలక్స్ బస్సు సర్వీసును ప్రారంభించారు. టీజీఎస్ ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ సరి రామ్ ఆదేశాల మేరకు, ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో ఈ బస్సు ప్రతి శుక్రవారం రాత్రి 8 గంటలకు ఖమ్మం నుండి బయలుదేరుతుందని అధికారులు తెలిపారు. వాడపల్లి లోని



ప్రసిద్ధ దేవస్థానానికి వెళ్లే భక్తులకు ఈ సర్వీస్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచించారు. మరిన్ని వివరాలకు 9136446666 నంబర్ను సంప్రదించవచ్చని తెలిపారు. అలాగే ఆన్లైన్లో www.tgsrtcbus.in ద్వారా కూడా టికెట్లు బుక్ చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# నగరంలో గుప్పుమంటున్న గంజాయి

- గంజాయి మత్తులో యువత అల్లరి చేష్టలు దాడులు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు
- రాత్రిపూట బయటికి రావాలంటే భయం
- ప్రధాన సెంటర్లో రాత్రి వేళ వీరంగం



**కొత్తగూడెం టౌన్ మార్చి 20 (మనం న్యూస్):** గంజాయి రవాణా సరిహద్దులు దాటిపోకుండా ఉండేందుకు జిల్లా పోలీస్ ఎంత గట్టి నిఘా ఏర్పాటు చేసింది ఎక్కడికక్కడ చెక్పోస్టుల ఏర్పాటు చేసి గంజాయి రవాణా జిల్లాలో జరగకుండా నియంత్రణ చర్యలు చేపట్టారు అయినా కానీ చాప కింద నీరులా జిల్లా కేంద్రమైన కొత్తగూడెం నగరంలో ప్రవేశించి గుప్పు ఉంటుంది. ప్రధాన కోడళ్ళ వద్ద పాన్ షాపులు కూలింగ్ షాపులు అడ్డగా చేసుకుని కొంతమంది గంజాయి విగ్రహాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి గంజాయి సేవించిన యువత రాత్రి పూట అల్లర్లు గొడవలకు పాల్పడుతుండడంతో ప్రజలు బయటకు వచ్చేందుకు భయపడుతున్నట్లు తెలుస్తోంది మరీ ముఖ్యంగా నగరంలోని 59వ డివిజన్లో రాత్రి వేళలో యువత గంజాయి మత్తులో వీరంగం సృష్టిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు కుటుంబ సభ్యులతో కలిసి రాత్రివేళ సరదాగా బయటకు వెళ్లాలన్న భయమేస్తోందని ఏ కారణం లేకపోయినా సరే గంజాయి మత్తులో ఉన్నవారు ఈవ్ టీజింగ్ లు చేస్తూ ఎదురు తిరిగితే చితకబాదుతున్నట్లు తెలుస్తోంది గతంలో గంజాయి గ్యాంగ్ చేతిలో స్వయానా తన సోదరులతో కలిసి వెళ్లిన యువతిపై దుర్భాషలాడుతూ అల్లర్లు చేయడంతో ఎదురు తిరిగిన ఆ యువకుడి పై గంజాయి గ్యాంగ్ చితకబాది పోలీస్ కేసు వరకు వెళ్లిన సంఘటన కూడా లేకపోలేదు. పోలీసులు కఠినంగా చర్యలు తీసుకుంటున్నా కానీ ఏదో ఒక విధంగా గంజాయి నగరంలో ప్రవేశిస్తుందని స్థానికులు తెలుపుతున్నారు.

**గంజాయి మత్తులో యువత అల్లరి చేష్టలు దాడులు :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలోని 59వ డివిజన్లో రాత్రి వేళల్లో యువత గంజాయి మత్తులో అల్లరి చేస్తుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రైతు బజార్ వెనుక వైపున ఉన్న ఖాళీ ప్రదేశంలో యువకులు గుంపులుగా చేరి గంజాయి తాగుతూ రాత్రి వేళల్లో గందరగోళం సృష్టిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అదే విధంగా కిన్నెరసాని వాటర్ ట్యాంక్ నుండి లేపాక్షి రోడ్డువరకు రాత్రి సమయంలో కొంతమంది యువకులు గంజాయి మత్తులో తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని సమాచారం. ఈ ప్రాంతాల్లో రాత్రి వేళల్లో యువత గంజాయి సేవిస్తూ పెద్దఎత్తున గుమికూడుతున్నారని, దీనివల్ల మహిళలు మరియు వృద్ధులు రాత్రివేళ బయటికి రావడానికి భయపడుతున్నారని స్థానికులు చెబుతున్నారు.

**రాత్రిపూట బయటికి రావాలంటే భయం** : ముఖ్యంగా రాగిచెట్టు – – ఐస్ మ్యాజిక్స్ సందు దగ్గర ఉన్న టిఫిన్ బళ్ళు అర్ధరాత్రి 12 నుంచి 1 గంట వరకు కొనసాగుతున్నందున గంజాయి మత్తులో ఉన్న యువకులు అక్కడికి చేరి తినటానికి వస్తూ దారిలో వెళ్లే మహిళలను, పెద్దవారిని బెదిరించడం, అసభ్యంగా ప్రవర్తించడం వంటి ఘటనలు జరుగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని పోలీసు యంత్రాంగం వెంటనే స్పందించి రాత్రి వేళల్లో పర్యవేక్షణ పెంచి గంజాయి సేవిస్తూ అల్లరి చేసే యువతను అదుపులోకి తీసుకోవాలని 59వ డివిజన్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ఈ సమస్య మరింత పెరిగి ప్రజల భద్రతకు ముప్పుగా మారే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

మనం కొత్తగూడెం
కొత్తగూడెం కార్పొరేషన్ - సింగరేణి



## రైటర్ బస్తి గణేష్ టెంపుల్ ఆదాయంపై భక్తుల ఆగ్రహం





**కొత్తగూడెం టౌన్ మార్చ్ 20 (మనం న్యూస్) :**
కొత్తగూడెం పట్టణంలోని రైటర్ బస్తిలో ఉన్న గణేష్ టెంపుల్‌కు సంబంధించిన ఆస్తులపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్ నడిబొడ్డున ఉన్న ఆలయానికి చెందిన ఆరు షాపుల నుంచి ప్రతి నెల సుమారు పదివేల రూపాయల చొప్పున కిరాయి వస్తోందని స్థానికులు చెబుతున్నారు. అయితే దాదాపు పది సంవత్సరాలుగా ఈ డబ్బులు ఎక్కడికి వెళ్తున్నాయి, ఆలయ అభివృద్ధికి ఎందుకు వినియోగించడంలేదని భక్తులు ప్రశ్నిస్తున్నారు. దేవాలయానికి సంబంధించిన ఆదాయం, ఖర్చుల వివరాలు ఎక్కడా వెల్లడించకపోవడం పై ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దేవాలయ కమిటీ లేకుండా సెక్రటరీ ఒక్కరే వ్యవహారాలు నిర్వహిస్తున్నారని, ఆలయానికి వచ్చే ఆదాయంపై పారదర్శకత లేకపోవడం సరైంది కాదని భక్తులు మండిపడుతున్నారు. దేవాలయానికి వచ్చే కిరాయి డబ్బుల లెక్కలు వెంటనే బయట పెట్టాలని, ఆలయ అభివృద్ధికి వినియోగించాల్సిన నిధులు ఎక్కడికి పోతున్నాయో అధికారికంగా తెలియజేయాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నారు. స్థానిక అధికారులు, పట్టించుకుని ఆరు షాపులకు నూతన టెండర్స్ పిలవాలని వెంటనే స్పందించి ఆలయ ఆర్థిక వ్యవహారాలపై విచారణ జరిపించాలని భక్తులు కోరుతున్నారు.

## టెన్నిస్ టోర్నమెంట్‌లో సింగరేణికి గోల్డ్ మెడల్స్

– అభినందించిన అధికారులు





**కొత్తగూడెం సింగరేణి, మార్చి 20(మనం న్యూస్):**
మహానది కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్(ఎంసీఎల్) ఆధ్వర్యంలో ఓడిస్సాలోని సంబల్ పూర్ నందు ఈ నెల 16వ తేదీ నుండి 18వ తేదీ వరకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లాన్ టెన్నిస్ టోర్నమెంట్ లో సింగరేణి ఉద్యోగులు అత్యంత ప్రతిభ చూపించారు. కోల్ ఇండియా స్థాయిలో మొత్తం సిఐఎల్ నుండి 9 కంపనీలు పాల్గొన్న సిఐఎల్ ఇంటర్ కంపెనీ లాన్ టెన్నిస్ టోర్నమెంట్ లో సింగరేణి సంస్థ మొత్తం 3 గోల్డ్ మెడల్స్ ను సాధించింది. బి.సంజీవ్ ఓపెన్ పురుషుల సింగిల్స్ విభాగంలో, జే.శ్రీమన్నారాయణ వెటరన్ సింగిల్స్ విభాగంలో, వెటరన్ డబల్స్ విభాగంలో జి.మురళి కృష్ణ అండ్ శ్రీమన్నారాయణ చెరొక గోల్డ్ మెడల్ ని గెలుచుకొని కోల్ ఇండియా స్థాయిలో సింగరేణి విజయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జివి.కిరణ్ కుమార్, డిజిఎం(పర్సనల్)వెల్ఫేర్ కేసా నారాయణరావు, టోర్నమెంట్ లో గోల్డ్ మెడల్స్ గెలుచుకున్న క్రీడాకారులను అభినందించారు.

## బడ్జెట్ లో విద్యా రంగానికి కేటాయింపులు ఏవి??

– జే.బీ.పీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



**కొత్తగూడెం టౌన్ మార్చి 20 (మనం న్యూస్ ):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో విద్యా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేలా ఉందని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ విమర్శించారు.బడ్జెట్ పై ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యా రంగానికి 15 శాతం నిధులను బడ్జెట్ లో కేటాయిస్తామని హామీ ఇచ్చి కేవలం 8.2 శాతం మాత్రమే నిధులు కేటాయించి చేతులు దులుపుకున్నారని,ఈ అరకొర నిధులు ఉద్యోగుల జీతభత్యాలకు కూడా సరిపోవని విమర్శించారు. 3,24,234 కోట్లతో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో వైద్య రంగానికి కేవలం 13679 కోట్లను మాత్రమే కేటాయించి పేద ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని,జాబ్ క్యాలెండర్ పై ప్రస్తావించలేదని,ఆరు గ్యారంటీల అమలు పై బడ్జెట్ లో ఎక్కడ ప్రస్తావన లేదని,ఉద్యోగాలకు సంబంధించిన పీఆర్సీ పై ప్రకటన లేకపోవడం దారుణమన్నారు.రాజీవ్ యువ వికాసానికి పోయిన బడ్జెట్ లో 6 వేల కోట్లు కేటాయించి 6 పైసలు కూడా ఖర్చు చేయలేదని దెప్పిపొడిచారు. ఈ బడ్జెట్ అంకెల గారడి తప్ప సామాన్య,పేద ప్రజలకు వొనగూరింది ఏమి లేదని విమర్శించారు.

## కొత్తగూడెం మున్సిపాలిటీలో కబేళా టెండర్ వివాదం



**కొత్తగూడెం టౌన్ మార్చ్ 20 (మనం న్యూస్ ):** కొత్తగూడెం మున్సిపాలిటీలో ప్రతి సంవత్సరం నిర్వహించే కబేళా టెండర్‌పై ఈసారి వివాదం చెలరేగింది. గత ఏడాది టెండర్‌ను పొందిన మహమ్మద్ హబీబ్ పదవీకాలం ఈ నెల చివరి వరకు ఉండగా, అధికారులు ముందుగానే కొత్త టెండర్ ప్రక్రియ ప్రారంభించడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తనకు చట్టబద్ధంగా లభించిన గడువు ఇంకా ముగియకముందే కొత్త టెండర్ వేయడం అన్యాయం అని హబీబ్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఇది నిబంధనలకు విరుద్ధమని, తన హక్కులను హరించే చర్యగా అభివర్ణించాడు. ఈ వ్యవహారంలో సంబంధిత అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపించాడు. “నాకు ఇచ్చిన టెండర్ గడువు మార్చి చివరి వరకు ఉంది. అయినా ముందే కొత్త టెండర్ పెట్టడం వెనుక ఏముంది?” అంటూ ప్రశ్నించాడు. తనకు న్యాయం చేయాలని, లేకపోతే చట్టపరమైన పోరాటానికి సిద్ధమని హెచ్చరించాడు.
స్థానికంగా ఈ విషయం హాట్ టాపిక్‌గా మారింది. మున్సిపల్ అధికారులు ఈ వివాదంపై ఎలా స్పందిస్తారో చూడాల్సి ఉంది.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం



# కొత్తగూడెం నియోజకవర్గం

కొత్తగూడెం కార్పొరేషన్ - చుంచుపల్లి - లక్ష్మీదేవిపల్లి - సుజాతనగర్

## తాను నాయక్ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం

- కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ గణేష్ నాయక్
- ఇల్లందు క్రాస్‌రోడ్‌లో తాను నాయక్ విగ్రహం ఏర్పాటు చేయాలి: వీరు నాయక్
- తాను నాయక్ 76వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



-- ఇల్లందు క్రాస్‌రోడ్‌లో తాను నాయక్ విగ్రహం ఏర్పాటు చేయాలి: వీరు నాయక్, జేఏసీ వైస్ చైర్మన్

**లక్ష్మీదేవిపల్లి మార్చి 20 (మనం న్యూస్):** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పోరాడిన బంజారా తెగకు చెందిన జాటోత్ తాను నాయక్ జీవిత గాథ ప్రతీ ఒక్కరికి ఆదర్శనీయమని కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ నాయక్ అన్నారు. ప్రజలను సంఘటితం చేసి భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమించారని గుర్తుచేశారు. తాను నాయక్ 76వ వర్ధంతి సందర్భంగా బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్ ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి మండలంలో శుక్రవారం నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో గణేష్‌నాయక్ పాల్గొని తాను నాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గణేష్ నాయక్ మాట్లాడుతూ 1948 సంవత్సరంలో హైదరాబాద్ సంస్థానంలో పోలీస్ యాక్షన్ ఏర్పాటు చేసిన సమయంలో కుల, మతాలకు అతీతంగా ప్రజలను సంఘటితం చేసి ఎదురొడ్డి నిలబడ్డారన్నారు. ధర్మపురం తండా మొండ్రాయికి చెందిన తాను నాయక్ కుటుంబంలో తండ్రి హమూనాయక్, తల్లి మంగిలి, ఐదుగురు సోదరులు సైతం తెలంగాణ స్వరాజ్యం కోసం పోరుసల్పారని గుర్తుచేశారు. తాను నాయక్‌తో సహా తన ఆరుగురు సోదరులు సైతం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరమరణం పొందారని చెప్పారు. నేడు దేశంలో బంజారాలు ఎదుర్కొంటున్న సమస్యలు, హక్కుల సాధనకై తాను నాయక్ స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వీరమరణం పొందిన బంజారా బిడ్డ జాటోత్ తాను నాయక్ విగ్రహాన్ని లక్ష్మీదేవిపల్లి మండలంలోని ఇల్లందు క్రాస్‌రోడ్ సెంటర్‌లో ఏర్పాటు చేయాలని జేఏసీ వైస్ చైర్మన్ వీరు నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తొలిసారిగా ఇల్లందు క్రాస్‌రోడ్ వద్ద తాను నాయక్ వర్ధంతి నిర్వహించినట్లు చెప్పారు. ఆయన పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ బంజారా హక్కులను సాధిస్తామని, అందుకోసం బంజారాలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అజ్మీరా లైలా, గుగులోత్ ప్రేమిందర్, హతీరాం, కార్పొరేటర్ సింధు తపస్వి, జేఏసీ గౌరవాధ్యక్షులు రమేష్ రాథోడ్, బానోత్ రాములు, సాధులు గణేష్ మహరాజ్, రాములు మహరాజ్, జేఏసీ ప్రధాన కార్యదర్శులు ధరావత్ కన్షీరామ్, మూడ్ జయరాం, కో--కన్వీనర్లు మాళోత్ శివ, గుగులోత్ చందర్ నాయక్, గుగులోత్ భద్రు, నూనావత్ రవి, బాబులాల్ నాయక్ , బాలకృష్ణ,భరత్, నర్సింహా, హనుమంతు, సేవ్యా, బానోత్ ప్రసాద్, శ్రీను, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు, మహిళా కో--కన్వీనర్ జానకి బాయి, రమేష్, బాలు, కిషన్, హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రేయాస్ ఉగాది పురస్కారం అందుకున్న యంగ్ ఇండియన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జేబీ బాలు



**చుంచుపల్లి,మార్చి20(మనం న్యూస్) :** ఖమ్మంలో నిన్న రాత్రి ఘనంగా నిర్వహించిన శ్రేయాస్ ఉగాది పురస్కార కార్యక్రమంలో ఉభయ ఖమ్మం జిల్లాలకు చెందిన వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న ప్రముఖులను సన్మానించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలానికి చెందిన యంగ్ ఇండియన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జేబీ బాలు జాతీయ స్థాయిలో చేసిన సేవలకు గాను శ్రేయాస్ ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. ఈ అవార్డును ప్రముఖ సినీ గాయని సునీత చేతుల మీదుగా స్వీకరించారు. అవార్డు అందుకున్న అనంతరం బాలు మాట్లాడుతూ, ఈ గౌరవం తనకు తోడ్పడుతున్న మిత్రులు, సహచరులకు చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి వర్ధమాన నటి మీనాక్షి చౌదరి, టీవీ సీరియల్ నటీనటులు, నిర్వాహకులు, పట్టణ ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వ్యాపారవేత్తలు తదితరులు హాజరయ్యారు. అవార్డు గ్రహీతలను అభినందించిన ప్రముఖులు, ఇలాగే ప్రజా శ్రేయస్సు కోసం సేవలను కొనసాగించాలని ఆకాంక్షించారు.

## నంద తండా సర్పంచ్ మాలోత్ బలరాం ఆధ్వర్యంలో హైవే డివైడర్ పక్కన గల మట్టి తొలగింపు





**చుంచుపల్లి,మార్చి 20(మనం న్యూస్) :** చుంచుపల్లి మండలం పరిధిలోని ఖమ్మం--కొత్తగూడెం హైవేపై ప్రమాదాలకు కారణమవుతున్న డివైడర్ సమస్యను నంద తండా సర్పంచ్ మాలోత్ బలరాం పరిష్కరించారు. హైవే డివైడర్ మధ్యలో పేరుకుపోయిన చెత్త, మట్టి కారణంగా వాహనదారులకు స్పష్టమైన దృశ్యం లేక ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారి, ఎప్పుడైనా ప్రమాదాలు జరిగే అవకాశం ఉండేది. ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ మాలోత్ బలరాం స్వయంగా ముందడుగు వేసి, తన ఆధ్వర్యంలో శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. డివైడర్ మధ్యలో ఉన్న చెత్త, మట్టిని పూర్తిగా తొలగించి రహదారిని సురక్షితంగా మార్చించారు. ఈ చర్యపై స్థానిక ప్రజలు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌ను అభినందించారు. ప్రజల ప్రాణాలను కాపాడే దిశగా తీసుకున్న ఈ చర్య అభినందనీయం అని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల భద్రతపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న సర్పంచ్ మాలోత్ బలరాం సేవలు ఆదర్శంగా నిలుస్తున్నాయని స్థానికులు తెలిపారు.

## ప్రగతి నగర్ శివాలయంలో కోటికుంకుమార్చన





**లక్ష్మీదేవిపల్లి మార్చి 20 (మనం న్యూస్):** స్థానిక ప్రగతి నగర్ లోని శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయం శివాలయంలో బ్రహ్మశ్రీ కొండవీటి దత్తాత్రేయ శర్మ ఆధ్వర్యంలో కోటికుంకుమార్చనా మహాయాగము శుక్రవారం ప్రారంభించారు. స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది నుండి శ్రీరామనవమి పర్యంతమును 28 వ తేదీ శనివారం వరకు సకల భక్తజనుల రక్షణార్థం సకల ప్రజలకు సౌభాగ్య, ఆరోగ్య, ఆనంద, ఐశ్వర్యము కలుగాలనే సంకల్పముతో పంచాయతన సహితముగా కోటికుంకుమార్చనా మహాయాగమును నిర్వహిస్తున్నట్టు అర్చకులు దత్తాత్రేయ తెలిపారు. ఈ అవకాశాన్ని భక్త జనులందరూ సద్వినియోగం చేసుకొని దైవ కార్యక్రమములో పాల్గొని అమ్మవారిని దర్శించి, పూజించి, సేవించి జగదాంబ అనుగ్రహమునకు పాత్రులై సౌభాగ్య, ఆరోగ్య, ఆనంద ఐశ్వర్యములు పొందగలరు అని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జరుగున్న యాగమును విజయవంతం చేయాలని కోరారు.

## మున్సిపాలిటీ కార్మికులకు ఉగాది కానుకలు

- కార్పొరేటర్ శ్రావణి-సాయికుమార్



**సుజాతనగర్, మార్చి 20 (మనం న్యూస్):** కొత్తగూడెం మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని సుజాతనగర్ 21వ డివిజన్‌లో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మునిసిపల్ కార్మికులకు ఘనంగా వస్త్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 21వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి చింతలపూడి శ్రావణి-సాయికుమార్ దంపతులు పాల్గొని కార్మికులకు వస్త్రాలను అందజేసి హృదయపూర్వకంగా ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, పట్టణ పరిశుభ్రత మరియు ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో మునిసిపల్ కార్మికుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి రోజూ కష్టపడి పనిచేస్తూ నగరాన్ని శుభ్రంగా ఉంచుతున్న కార్మికుల సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. అనంతరం కార్మికులతో కలిసి స్నేహపూర్వక వాతావరణంలో భోజనం చేసి, వారి సమస్యలు మరియు అవసరాలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో 99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా కొనసాగుతున్న 12 రోజుల ప్రత్యేక కార్యక్రమాల గురించి చర్చించి, డివిజన్ అభివృద్ధికి కార్మికుల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో, సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కార్మికులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, మునిసిపల్ సిబ్బంది మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు పార్టీలో "ఫ్లెక్సీ" పంచాయతీ..?

- పార్టీ కోసం కష్టించా..!
- పార్టీ పెద్దల సూచన మేరకు కార్పొరేట్ సీటు త్యాగం చేశా..
- వాడుకుని వదిలేశారు..
- దళితుడినని పక్కన పెట్టడం బాధించింది : సీనియర్ కమ్యూనిస్టు ఆదామ్




**పాల్వంచ, మార్చి 20(మనం న్యూస్):** ఓడ దాటేటప్పుడు ఓడ మల్లయ్య – ఓడ దాటిన తర్వాత బోడి మల్లయ్య అనే సామెతను కమ్యూనిస్టు ( సిపిఐ) నేతలు అక్షరాలా పాటించారని సీనియర్ కమ్యూనిస్టు నేత కొమ్మవరపు ఆదాం అసంతృప్తి వ్యక్తం చేశారు. 44వ డివిజన్ కార్పొరేటర్ వీసంశెట్టి విశ్వేశ్వరరావు పరిస్థితి ఇందుకు కొట్టొచ్చినట్టు కనిపిస్తుందని ఆదామ్ శు క్రవారం భావోద్వేగ ప్రకటన చేశారు. ఆదామ్ మాటల్లోనే.. భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) నిర్మాణపరంగా ప్రజలతో మమేకమై పనిచేయాలి. కులాలు, మతాలకతీతంగా ఉన్నప్పుడే పటిష్ట శాఖలతో పార్టీ నిర్మాణం బలోపేతం సాధ్యం. 44వ డివిజన్లో ఇండిపెండెంట్ గా గెలిచే అవకాశం తనకు ఉన్నప్పటికీ..పార్టీ నాయకత్వం సూచన మేరకు మరో వ్యక్తి విజయం కోసం అహర్నిశలు శ్రమించా. దళిత కుటుంబానికి చెందిన వ్యక్తిగా తనను పరిగణించారే తప్ప, పార్టీ పురోభివృద్ధికి పనిచేసిన వానిగా గుర్తించలేదు.

**అవమానించడం బాధాకరం..**

కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె షాబీర్ పాషా మాటతో గెలిసే సీటును పార్టీకి కట్టుబడి త్యాగం చేశా. 44వ డివిజన్ ను విశ్వేశ్వరరావుకు పార్టీ కేటాయించినప్పటికీ.. కొత్తగూడెం నగరపాలక సంస్థ పాల్వంచ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా సమిష్టి కార్యచరణతో ముందుకు సాగాం. పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేశాం.

**దళితుడినని అవహేళన..**

దళితుడి (ఎస్సీ ) నైనందునే తనను "కరివేపలా" వాడుకుని, వదిలేసారని ఆదామ్ సోషల్ మీడియా వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు. 44వ డివిజన్ లో అవమానకరంగా పెక్సీలు పెట్టడం బాధించిందని గుర్తు చేశారు. ఉగాది సందర్భంగా డివిజన్ కి సంబంధం లేని వ్యక్తుల ఫోటోలు పెట్టి, డివిజన్ ప్రజల్ని అవమానపరిచారు. 44వ డివిజన్ ప్రజలు పెక్సీలు చూసి నవ్వుకుంటున్నారు. కష్టం ఒకరిది– ఫలితం మరొకరిది అన్న సామెతను 100% రుజువు చేశారని ఆదాం ఘంటాపదంగా చెప్పారు.

**వ్యక్తుల కోసం కాదు – ప్రజల కోసం పనిచేయాలి**

ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టు పార్టీకి కార్యకర్త ముఖ్యం. వ్యక్తుల కోసం పని చేయొద్దని హితవు పలికారు. కమ్యూనిస్టు పార్టీకి అందరూ సమానమే. కప్పదాటే వ్యక్తుల కోసం పని చెయ్యొద్దు. కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం పనిచేయాలి. స్వార్థ రాజకీయాల కోసం చేయొద్దు. ప్రజలతో సంబంధం ఉన్న కమ్యూనిస్టు నాయకుడికి అవకాశం కల్పిస్తే.. మరింత అభివృద్ధి చేస్తారు. మాయగాళ్లకు అవకాశం ఇస్తే పతనం తప్పదని ఆదామ్ సున్నిత వ్యాఖ్యలు చేశారు. కమ్యూనిస్టు పార్టీ పెద్దలు నిస్వార్ధంగా ఆలోచించి, నిర్ణయాలు తీసుకోవాలి. స్వార్థపూరితంగా వ్యవహరిస్తే.. ప్రజల్లో పరాభవం తప్పదని ఆదాం తన అనుభవాలను వ్యక్తపరిచారు.

# భరతనాట్యంలో దూసుకుపోతున్న చిన్నారి "శ్రీదాత్రి"

- పలు వేడుకల్లో ప్రదర్శనలు
- ప్రముఖులచే ప్రశంసలు
- ఉగాది సంబరాల్లో మేయర్ చేతుల మీదుగా సత్కారం

**పాల్వంచ, మార్చి 20(మనం న్యూస్):**
"పిట్ట' కొంచెమైనా "కూత" ఘనం సామెతను నిజం చేస్తూ.. భరతనాట్యంలో దూసుకుపోతోంది చిన్నారి "శ్రీదాత్రి". పట్టణ పరిధి ఒడ్డుగూడెంకు చెందిన బి టి పి ఎస్ కర్మగారంలో అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిచేస్తున్న కంచర్ల శేఖర్ బాబు– దివ్య దంపతుల కుమార్తె శ్రీదాత్రి, రెజీనా కార్మెల్ కాన్వెంట్ లో 2వ తరగతి విద్యనభ్యసిస్తోంది.

**చిన్నతనం నుండే భరతనాట్యంలో దిట్ట..**

చిన్నతనం నుండే విద్యతోపాటు సాంస్కృతిక రంగంలో నేటి మేటిగా చిన్నారి శ్రీదాత్రి రాణిస్తోంది. ప్రధానంగా భరతనాట్యం ఇతివృత్తంగా ఎంచుకొని, ప్రాచీన కళలకు జీవం పోస్తోంది. ప్రదర్శించే బుడిబుడి నృత్యం ప్రేక్షకులను అబ్బురపరుస్తోంది. ఫస్ట్ క్లాస్ నుండి ఇప్పటివరకు పలు వేదికల్లో ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆదరణ పొందుతున్నాయి. ఇప్పటివరకు పలు వేదికల ద్వారా సుమారు 100 ప్రదర్శనలిచ్చిన శ్రీదాత్రి కళాస్ఫూర్తికి ప్రజలు నీరాజనాలు పలకడం విశేషం.

**ఉగాది సంబరాల్లో.. మేయర్ ప్రశంసలు**

ఉగాది ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి నిర్వాహకులు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అతిథులుగా కొత్తగూడెం



శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, కొత్తగూడెం నగరపాలక సంస్థ మేయర్ మూడు గణేష్, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. భరతనాట్యం, సాంస్కృతిక కళా ప్రదర్శనలతో చిన్నారి "శ్రీ ధాత్రి" హావభావాలతో మెప్పించింది. మేయర్ గణేష్ చిన్నారులను అభినందించారు. అనంతరం మెరిట్ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ప్రత్యేకంగా శ్రీధాత్రి ప్రదర్శనకు మంత్రముగ్ధులయ్యారు.

మనం



# పాల్వంచ

పాల్వంచ సిటీ - పాల్వంచ మండలం

## హామీలు బడ్జెట్లో బుట్టదాఖలేనా..!

- ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్య రంగానికి లోటు
- విద్యార్థి విభాగం పట్టణ అధ్యక్షులు దుర్గాప్రసాద్



**పాల్వంచ, మార్చి 20(మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం నాయకులు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు జూపెల్లి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్యారంగానికి పెద్దగా కేటాయించింది ఏమీలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాది బడ్జెట్ రూ 21,389 కోట్లు కాగా.. ఈసారి రూ 26,674 ప్రతిపాదించి, గత బడ్జెట్ కి ఈ బడ్జెట్ కొన్ని కోట్లు మాత్రమే పెంచారని ఎద్దేవా చేశారు. నిధుల్లో అత్యధికం ఉపాధ్యాయులు, అధ్యాపకుల జీతాలకే పోతాయని, అభివృద్ధి పనులకు మిగలవని అభిప్రాయపడ్డారు. పాఠశాల విద్యాశాఖ పరిధిలో 26 వేల పాఠశాలలున్నాయి. వాటిలో వందల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇక 194 ఆదర్శ పాఠశాలలుంటే అందులో 160 చోట్ల అమ్మాయిలకు వసతి ఉంది. మిగిలిన చోట్ల వసతి లేదు. ఇక కేజీబీవీలో సామర్థ్యానికి మించి, విద్యార్థులు ఉన్నారు. ప్రత్యేక అకాడమిక్ బ్లాకులు లేవు. కాంగ్రెస్ తన ఎన్నికల ప్రణాళికలో 15% శాతం నిధులు ఇస్తామని చెప్పిన ప్రస్తుతం 7.6 శాతమే కేటాయించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. చదువుకు పెద్ద పద్దులు కనిపిస్తున్నా..మొత్తం బడ్జెట్లో విద్యాశాఖ వాటా అంతంత మాత్రమే. పాఠశాల విద్యాశాఖ బడ్జెట్లో కనీసం 85 శాతం అంటే దాదాపు రూ 18 వేల కోట్లు ఉపాధ్యాయులు, ఉద్యోగుల వేతనాలకే పోతాయి. ఇక మిగిలిన సుమారు మిగిలే కొన్ని కోట్లల్లో ఇంకా ఇతర వాటికి ఖర్చవుతాయని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల హామీల్లో విద్యార్థులకు స్కూటీలు, టెన్త్, ఇంటర్ పాసైన విద్యార్థులకు రూ 25 వేలు, డిగ్రీ పాసైన విద్యార్థులకు రూ 50 వేలు, పీజీ పాసైన విద్యార్థులకు లక్ష, పీహెచ్డీ చదివిన విద్యార్థులకు ఐదు లక్షలు ఇస్తామని చెప్పి, ఈ సంవత్సరం బడ్జెట్లో దాని ఊసు ఎత్తకపోవడం అవివేకమన్నారు. విద్యార్థులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. విద్యారంగానికి పెద్ద పీట వేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలు రూ 307 నిర్దిష్ట వేతనం అందేలా పనిచేయాలి : ఏపీడి

- వేసవి రీత్యా సమయపాలన పాటించాలి
- పలు నర్సరీల పరిశీలన



**పాల్వంచ, మార్చి 20(మనం న్యూస్):** ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది. కాబట్టి ఉదయం 6 గంటలకు పనికి వచ్చి 11 గంటల వరకు పనిచేయాలని ఏపీడి రమణ సూచించారు. కేశవాపురం గ్రామపంచాయతీ పరిధిలో కుందేటి చెరువు పూడికతీత పనిని శుక్రవారం పరిశీలించారు. కూలీలతో మాట్లాడారు. ప్రతి ఒక్కరికి ప్రతిరోజు వేతనం రూ 307 లు వచ్చే విధంగా మార్కింగ్ ప్రకారం పనిచేయాలని పేర్కొన్నారు. ఉదయం పనికి వచ్చిన వెంటనే ఎన్ ఎం ఎం ఎస్ ద్వారా హాజరు పంపి, మళ్లీ నాలుగు గంటల తర్వాత హాజరు పంపిన తర్వాత మాత్రమే పని నుండి వెళ్లాలని సూచించారు. అనంతరం జగన్నాథపురం, కేశవాపురం గ్రామపంచాయతీ నర్సరీలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ చెన్నకేశవులు, ఏపీవో పోరండ్ల రంగా, కార్యదర్శులు కృష్ణవేణి, రాంబాబు, వంశీకృష్ణ క్షేత్ర సహాయకులు మాలోత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..




# అశ్వారావుపేట

అశ్వారావుపేట - దమ్మపేట - అన్నపురెడ్డిపల్లి - చండ్రుగొండ - ములకలపల్లి

## ఎకో పార్క్ నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని కోరిన ఎమ్మెల్యే జారే



**దమ్మపేట, మార్చి 20 (మనం న్యూస్):** హైదరాబాద్ రాష్ట్ర పర్యావరణ పరిరక్షణ, అటవీ అభివృద్ధి, సాంకేతిక శాఖల మంత్రివర్యులు కొండా సురేఖ,ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, వారి చాంబర్ నందు కలసి నూతన మున్సిపాలిటీగా ఏర్పడ్డ నియోజకవర్గ కేంద్రం అశ్వారావుపేటలో ఎకో పార్కు నిర్మాణం కొరకు తగినన్ని నిధులు కేటాయించవలసిందిగా వినతి పత్రం అందజేశారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల



**దమ్మపేట, మార్చి 20 : (మనం న్యూస్):** ఉమ్మడి ఖమ్మం జిల్లా ముస్లిం సోదర సోదరీ మనులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు నెలరోజులపాటు కఠినమైన ఉపవాస దీక్ష చేసిన ముస్లిం సోదర సోదరీమణులు ఈ పండగను ఘనంగా జరుపుకోవాలని మంత్రి తన శుభాకాంక్షలు తెలిపారు. త్యాగానికి, సహనానికి, భక్తి విశ్వాసాలకు ఈ పండగ ప్రత్యేకంగా నిలుస్తుందని, మనుషుల మధ్య సామరస్యం, ఐకమత్యం, సోదర భావం స్ఫూర్తితో ఘనంగా జరుపుకునే ఈ రంజాన్ పండగ ప్రత్యేకమైనదని మంత్రి తుమ్మల తన శుభాకాంక్షలు లో తెలిపారు.

## అంబులెన్స్‌లో ప్రసవం.. తల్లీ, శిశువు సురక్షితం

– అంబులెన్స్ సిబ్బందిని అభినందించిన గ్రామస్తులు



**దమ్మపేట,మార్చి 20 (మనం న్యూస్):** దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామానికి చెందిన తాటి కృష్ణకుమారి ప్రసవ వేదనలతో బాధపడుతుండగా 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే దమ్మపేట 108 సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇ.ఎం.టి రాము చీమల పరీక్షించగా ఆమెకు తీవ్ర ప్రసవ వేదనలు ఉన్నట్లు గుర్తించారు. వెంటనే ఆమెను అంబులెన్స్‌లోకి తీసుకుని వైద్య పరీక్షలు చేసి ఆసుపత్రి కి తరలిస్తుండగా కృష్ణకుమారి ప్రసవ వేదనలు ఎక్కువ కావడంతో అంబులెన్స్‌లోనే సురక్షితంగా పండంటి ఆడ శిశువుకు జన్మనిచ్చింది. తల్లి,శిశువు ఇద్దరూ ఆరోగ్యంగా ఉండగా, అనంతరం దమ్మపేట ఆసుపత్రికి తరలించారు.అత్యవసర సమయంలో చాకచక్యంగా స్పందించిన ఇ ఎం టి రాము చీమల, పైలట్ లాల్‌సింగ్,ను స్థానికులు అభినందించారు.

## రోడ్డుకిరువైపులా పిచ్చి మొక్కల తొలగింపు

– పరిసరాల పరిశుభ్రతకు ప్రజలందరూ సహకరించాలి : పంచాయతీ పాలక వర్గం



**దమ్మపేట,మార్చి 20(మనం న్యూస్ ):** దమ్మపేట ప్రధాన రహదారి మందలపల్లి పాల్వంచ రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలను డోజర్ సహాయంతో తొలగించే కార్యక్రమాన్ని దమ్మపేట పంచాయతి పాలకవర్గ సభ్యులు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయతి కార్యదర్శి అనంత కుమార్ మాట్లాడుతూ రోడ్లపై వాహన రాకపోకలకు ఆటంకం కలగడమే కాకుండా, ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి అని పిర్యాదులు అందడంతో పాటు, ఉదయం, సాయంత్రం వేళ వాకింగ్ చేసే ప్రజల భద్రతను మెరుగుపరచడానికి, ప్రమాదాలను నివారించే ఉద్దేశ్యంతో కార్యక్రమం చేపట్టాము అన్నారు. రోడ్డు ప్రక్కన గల వ్యాపార నిర్వాహకులకు రోడ్డు ప్రక్కన చెత్త, గాజు సీసాలు, ప్లాస్టిక్ బాటిల్స్ వేయకుండా చర్యలు తీసుకోవాలని అని తెలియజేశారు. తదనంతరం శివాలయం పేరంటాల చెరువు మధ్య గల రోడ్డుకు ఇరువైపులా పెరిగిన ముళ్ల కంపలు, పిచ్చి మొక్కలను తొలగించే కార్యక్రమము నిర్వహించారు. ఎం.పి.పి.ఎస్ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని, గాంధీ బొమ్మ సెంటర్లో పారిశుద్ధ్య పనులను, ఇసుక తోడుతున్న మోటార్ గల మార్కెట్ యార్డు మంచి నీటి ట్యాంకును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, బత్తుల సాయి, ఉయ్యాల లక్ష్మీనారాయణ, దాసరోజు సరిత రామారావు, బద్దె వెంకటలీల రాంబాబు, పూనెం పోలమ్మ మరియు గ్రామస్తులు చిన్నంశెట్టి యుగంధర్, రొయ్యల సతీష్ కుమార్, ధర్మసోతు నరేష్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మసీదులకు 'ఇఫ్తార్' నిధుల పంపిణీ



**దమ్మపేట, మార్చి 20 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం మంజూరు చేసిన ఇఫ్తార్ విందు నిధులను గురువారం దమ్మపేట మండలంలోని వివిధ మసీదుల కమిటీలకు అందజేశారు. మండలంలోని ఏడు ప్రధాన మసీదులకు కలిపి మొత్తం రూ. 75,000 నిధులు విడుదలయ్యాయి.స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్ర మంలో.రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) చేతుల మీదుగా ఈ నిధులను మసీదు కమిటీ ప్రతినిధులకు పంపిణీ చేశారు.మండల పరిధిలోని దమ్మపేట,మందలపల్లి, ముష్టిబండ,పట్వారి గూడెం, మొద్దులగూడెం. గణేష్‌పాడు,మొండివర్రె మసీదు కమిటీకి సుమారు రూ.10,714 చొప్పున నిధులు అందజేసినట్లు అధికారులు వెల్లడించారు.రంజాన్ మాసంలో నిరుపేద ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసేందుకు ఈ ఆర్థిక సాయం ఎంతోదోహద పడుతుందని మసీదు కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మసీదుల కమిటీ అధ్యక్షులు షేక్ షబ్బీర్, షేక్ షుకూర్, షేక్ రషీద్, అహ్మద్ జానీ, హనీఫ్, అజీమ్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## 'మోసపూరిత బడ్జెట్

టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డా రమేష్



**దమ్మపేట,మార్చి 20 (మనం న్యూస్ ):** అంకెల గారడీతో అన్ని వర్గాల ప్రజలను నిరాశ పరిచిన బడ్జెట్,మోసపూరిత గ్యారంటీలు,దొంగ హామీలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక 3వ సారి ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను నిరాశపర్చిందని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్,పత్రిక ప్రకటనలో విమర్శించినారు.సభలో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో హామీలను,వాగ్దానాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు.కళ్యాణలక్ష్మి పథకం ద్వారా తులం బంగారం,రెండు లక్షల ఉద్యోగాలు,మహా లక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఇస్తానన్న 2500రూపా యలు ఇలా చెప్పిన ఎన్నో హామీలు ఏమయ్యాయని ప్రశ్నిస్తూ,బడ్జెట్ ఒక మోసం అని ఆరోపించారు.బీసీ సంక్షేమానికి కేటాయించిన రూ.20,000 కోట్ల నిధులపై స్పష్టత లేదని,బీసీల హక్కులను ప్రభుత్వం కాలరాస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ద్వారా తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజల చెవుల్లో పువ్వులు పెట్టారని, కేవలం వాళ్ల స్కాములు చేయడానికి ఏర్పాట్లు చేసుకున్నారే తప్ప ప్రజలకు మేలు చేసే ఆలోచన లేదు అన్నారు.గత బడ్జెట్లో నిధులు కేటాయించి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయని పథకాలకు ఈ బడ్జెట్లో మళ్లీ నిధులు కేటాయిస్తే ప్రజలు ఎలా నమ్ముతారన్నారు. రాజీవ్ యువ వికాసం పథకానికి గత బడ్జెట్లో రూ.6 వేల కోట్లు కేటాయించి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి కూడా గత రెండు బడ్జెట్లలో నిధులు కేటాయించి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని అన్నారు.ఇప్పుడు ఈ బడ్జెట్లో మళ్లీ ఆ పథకాలకు నిధులు కేటాయించి ప్రజలకు అంకెల గారడీ చూపించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన బ్రేక్ ఫాస్ట్ పథకం ఆపేసి ఇప్పుడు మళ్లీ ఏదో కొత్తగా వాళ్లే తెచ్చినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటు మొత్తానికి ఈ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలను నిరాశ పరిచిన బడ్జెట్ దగాకోరు.బడ్జెట్, పేదలను వంచించిన బడ్జెట్,ఆరు గ్యారంటీలను పాతరేసిన బడ్జెట్ అనీ దొడ్డా రమేష్,ఆరోపించారు.క్లుప్తంగా చెప్పాలంటే ఎన్నికల హామీలను నెరవేర్చని బడ్జెట్‌గా నిరుద్యోగులు రైతులు,పేదలను మోసం చేసేలా ఈ బడ్జెట్ ఉందని తీవ్ర స్థాయిలో విమర్శించారు.

# మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాలి

- మున్నూరు కాపు పట్టణ అధ్యక్షులు పింగళి.
- ఇల్లందు ప్రభుత్వ స్థలంలో 2000 గజాల కమ్యూనిటీ హాల్ మున్నూరు కాపులకు ఏర్పాటు చేయాలి.
- రాజకీయంగా అన్ని పదవుల్లో పోటీకి సిద్ధంగా ఉండాలి. సర్పంచ్, వార్డ్ మెంబర్, చైర్ పర్సన్, ఎమ్మెల్యే, ఎంపీ, స్థానాలలో బరిలో దిగాలి



**ఇల్లందు, మార్చి 20 (మనం న్యూస్) :** ఇల్లందు కరెంట్ ఆఫీస్ ఏరియాలో గల పింగళి హోండా షోరూంలో శుక్రవారం నూతనంగా మున్సిపాలిటీలో వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైన మున్నూరు కాపు కౌన్సిలర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇల్లందు మున్నూరు కాపు సంఘ పట్టణ అధ్యక్షులు పింగళి నరేష్ పాల్గొని మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తులందరు ఐక్యతగా ముందుకు సాగాలని ఇల్లందు పట్టణ గ్రామీణ ప్రాంత మున్నూరు కాపుకులస్తులకుపిలుపునిచ్చారు. రాజకీయంగా అన్ని పదవుల్లో పోటీకి సిద్ధంగా ఉండాలి. సర్పంచ్, వార్డ్ మెంబర్, చైర్ పర్సన్, ఎమ్మెల్యే, ఎంపీ, స్థానాలలో బరిలో దిగాలి. ప్రస్తుత తరుణంలోఇల్లందుమున్సిపాలిటీలో 5,వ వార్డులలో చిల్లా విజయభారతి శ్రీనివాస్, 19వ వార్డులో పింగళి అనూహ్యా నరేష్, ఇద్దరు మహిళలు మున్నూరు కాపు సంఘం నుంచి కౌన్సిలర్ గా విజయం సాధించడం జరిగిందని హర్షం వ్యక్తం. రాజకీయ పార్టీలు మున్నూరు కాపులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వినియోగించుకుంటున్నారని, పదవులకు విషయంలో ప్రక్కకు పెట్టడం బాధకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మున్నూరు కాపు కులస్తులు అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలవాలని ఆకాంక్షించారు. ఇల్లందులో ప్రభుత్వం మున్నూరు కాపు కులస్తులకు 2000 గజాల ప్రభుత్వ స్థలంలో కమ్యూనిటీ హాల్, ఏర్పాటుచేయాలి. ఇల్లందులో మున్నూరు కాపు కమ్యూనిటీ హాల్ కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అనంతరం పలువురు మున్నూరు కాపు, కులస్తులు ప్రస్తుత కౌన్సిలర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కొక్కు నాగేశ్వర రావు, కటకం పద్మావతి, తోట లలిత శారద, లాయర్ దంతాల ఆనంద్, ఉపాధ్యక్షులు పగడాల చందు, పాలెపు ఆనంద్, మున్నూరు కాపు కులస్తులు రాజూరి మంజుల, నల్ల శ్రీను, దుర్గారావు, పెద్దినేని హరినాధ్ బాబు, కలవల సుధాకర్, చెట్టి సునీత, రాఘవరపు రాకేష్, ప్రేమ్, గౌతమ్, మాధవ్, నితీష్, బత్తిని సాంబ తదితరులు పాల్గొన్నారు.



# ఉగాది పండుగ రోజు అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర ఆలయం స్టేషన్ బస్తి లక్ష్మి గణపతి ఆలయాలలో పంచాంగ శ్రవణం

ఉగాది పండుగను పురస్కరించుకొని ఆయా ఆలయాలలో శ్రీమాతా గ్రూప్ ఆఫ్ ఆధ్వర్యంలో గణపతి తాళం కాలభైరవాష్టకం హనుమాన్ చాలీసా మంగళహారతులు



**ఇల్లందు, మార్చి 20 (మనం న్యూస్) :** ఇల్లందు పట్టణంలో ఉగాది పండుగను పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని పాత శివాలయం, అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర ఆలయం, స్టేషన్ బస్తి లక్ష్మీ, గణపతి ఆలయాలలో, ఆలయల అర్చకులు వేదాంతం లక్ష్మీనరసింహ చార్యులు, హరి గోపాల శర్మ ల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హిందూ బంధువులకు, హిందూ ప్రేమికులకు, పరాభవ నామ నూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షలు. నూతన సంవత్సరశీ సందర్భముగా స్టేషన్ బస్తి శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో నూతన సంవత్సర ఉగాది ఉత్సవాలు అత్యంత వైభోగంగా నిర్వహించారు. ఉగాది విశిష్టతనుతెలియజేస్తూ ,పంచాంగ శ్రవణం ఎంతో వైభవముగా వివరించారు.అలాగే మానవాళి అందరికి భగవద్గీత ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో,శ్రీ మాత గ్రూప్ వ్యవస్థాపకులు దండమూడి మధురి శ్రీనివాస్, (డీకే శ్రీను) శిష్య బృందంచే శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారికి, నందీశ్వరుడికి, శివయ్యకు, ఆంజనేయ స్వామికి పూలు,పండ్లు, వస్త్రాలు



బహుకరించినారు. శ్రీమాతా గ్రూప్ సభ్యులు నూతన సంవత్సరం సందర్భముగా,గణపతి తాళం, కాలభైరవాష్టకం, హనుమాన్ చాలీసా, అచ్చుతాష్టకం, మంగళ హారతులు, మొదలగు శ్లోకాలు, పటిశీచడం జరిగింది. శ్రీమాతా గ్రూప్ సభ్యులకు మానవాళి అందరికీ భగవద్గీత ట్రస్ట్ ద్వారా సంక్షిప్త రామాయణం, నిత్య స్తుతి, హిందువునని గర్వించు -హిందువుగా జీవించు అను స్టిక్కర్, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వారి పంచ పరివర్తన కరపత్రంను,బహుకరించటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కొండపల్లి కోటయ్య, కంచర్ల సూర్యనారాయణ, నడికుదిటి సత్యనారాయణ, పగడాల చందు,జానకిరామ్, మానవాళి అందరికీ మానవాళి అందరికీ భగవద్గీత ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు డీకే, శీను, శ్రీ మాత గ్రూప్ సభ్యుల తల్లిదండ్రులు, భక్తులు, హిందూ బంధువులు, పాల్గొన్నారు, ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ మన హిందువులు ప్రతి ఒక్కరూ హిందూ సాంప్రదాయాలు పాటించాలని, హిందువులంతా ఐక్యతగా ఉండాలని సూచించారు. జైశ్రీరామ్, జై జై శ్రీరామ్, జై జై గీత, భగవద్గీత, భారత్ మాతాకీ జై, వందేమాతరం, నమో పార్వతీపయే హర హర మహాదేవ శంభో శంకర. సూచన: శ్లోకాలు నేర్చుకోద లచిన వారు శ్రీమాతా గ్రూప్ వ్యవస్థాపకులు శ్రీమతి దండమూడి మాధురి శ్రీనివాస్, (డీకే ),ని సంప్రదించవలసినదిగా కోరుచున్నాము.

# తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి గాయాలు..

**ఆళ్లపల్లి, మార్చి 20 (మనం న్యూస్):** ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి జారి గీత కార్మికుడికి గాయాలు అయిన సంఘటన ఆళ్లపల్లి మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన పొన్నం రాములు శు క్రవారం సాయంత్రం సమయంలో తాడి చెట్టు ఎక్కి దిగి వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు జారి కింద పడడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే రాములు ను మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స నుంచి మెరుగైన వైద్యం కొరకు కొత్తగూడెం లోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా రాములుని పరీక్షించిన వైద్యులు రాములు కాలు రెండు చోట్ల విరగడం జరిగిందని వెంటనే ఆపరేషన్ చేయాలని సూచించడం జరిగిందని తెలిపారు.

మనం



# ఇల్లందు

ఇల్లందు మున్సిపాలిటీ - ఇల్లందు మండలం

## ఇల్లందు ఎస్సీ బాలుర ప్రీమెట్రిక్ వసతిగృహంలో కంప్యూటర్ల చోరీపై విచారణ జరిపించాలి

**–పిడిఎస్‌యూ జిల్లా కమిటీ**



**ఇల్లందు, మార్చి 20 (మనం న్యూస్) :** ఇల్లందు ,పి డి ఎస్ యు, రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృధ్వి మనం పత్రికకు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఇల్లందు సాంఘిక సంక్షేమ బాలుర ప్రీ మెట్రిక్ వసతిగృహంలో 4 కంప్యూటర్లు, 1 మైక్ సెట్ చోరీ పై సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎస్సీ డిడి శ్రీలత కు వినతి,పత్రంఅందజేశారు. ఈసందర్భంగా ,పిడిఎస్ యూ, రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృధ్వీ, జిల్లా అధ్యక్షులు బుర్ర వీరభద్రం జిల్లా అధికారితో మాట్లాడుతూ విద్యార్థులకు చెందిన 2 లక్షల 50 వేల రూపాయల విలువ చేసే నాలుగు కంప్యూటర్లు, ఒక మైక్ సెట్ చోరీకి గురవడంపై సమగ్రమైన విచారణ జరిపించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా వసతి గృహాల్లో విద్యార్థులకు అందిస్తున్న కంప్యూటర్ విద్య పై పర్యవేక్షణ చేయాలని, కంప్యూటర్లు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయా,లేదా పరిశీలించాలని కోరారు. మొత్తం వసతి గృహాలలో విద్యార్థులు కంప్యూటర్లు ఉపయోగించేలా తగు ఏర్పాట్లు చేయాలని కోరారు. పేద విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించే లక్ష్యంతోఏర్పాటుచేసిన కంప్యూటర్లను సక్రమంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కంప్యూటర్లు ఇన్స్టాలేషన్ చేసుకునేందుకు ఇంటర్నెట్ సదుపాయం, టేబుల్స్, సాకెట్లు కొనుగోలు చేసేందుకు అధర్ ఆఫీస్ ఎక్స్పెండిచర్(ఓఓఈ) మంజూరు చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ తక్షణమే ఈ అంశంపై స్పందించి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సఫీయా మజీద్ అధ్యక్షుడుగా సాబేర్ ఖాన్...



**కరకగూడెం, మార్చి 20(మనం న్యూస్):** కరకగూడెం మండల కేంద్రంలో శుక్రవారం సఫీయా మజీద్ లో ముస్లింల సమా వేశం జరిగింది. ఈ సందర్భంగా మజీద్ కమిటీ నూతన అధ్యక్షుడుగా పఠాన్ సాబేర్ ఖాన్, ఉపాధ్యక్షుడుగా షేక్ యాకూబ్ పాషా, కార్యదర్శి గా షేక్ యాకూబ్ పాషా, క్యాషియర్ ఎస్ కే ఖలీల్, కోశాధికారి ఎస్ కే సోనీలతో పాటు మరి కొందరిని నూతన కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతు. మజీద్ లో సమస్యలు, ముస్లింలకు అన్ని విధాలుగా న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పఠాన్ అక్బర్ ఖాన్, సాదిక్, సలీమ్, అజ్మత్, అఫ్రోజ్, రోహీత్, ఖలీల్, అజ్జు, ఇర్ఫాన్, జాహీద్, ఇలీయాజ్, రియాజ్, జలీల్, ఖలీమ్ పాల్గొన్నారు.

## గేట్ ఫలితాల్లో సత్తా చాటిన మండల యువకుడు



**అశ్వాపురం,మార్చి 20 ( మనం న్యూస్ ):** మార్చి 19న వెలువడిన గేట్ ఫలితాల్లో మండల పరిధిలోని నెల్లిపాక బంజర గ్రామపంచాయ తీకి చెందిన మంద్రు శశికరన్ తన సత్తా చాటి ఆల్ ఇండియా 8వ ర్యాంకు సాధించాడు. శశికరన్ బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ పూర్తి చేసి, హైదరాబాద్ కూకట్ పల్లిలోని యూనివర్స్ డిజైన్ ప్రైవేట్ లిమిటెడ్ లో ఉద్యోగం చేస్తున్నాడు. ఎలాంటి కోచింగ్ తీసుకోకుండా, తనకున్న ప్రతిభతో ఫిబ్రవరి 15న గేట్ ( గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్ ) ఎంట్రన్స్ రాసి, యువతకు ఆదర్శంగా నిలిచాడు. శశికరణ్ 8వ ర్యాంకు సాధించడం పట్ల అతని తల్లి మాధవి, నెల్లిపాక బంజర గ్రామపంచాయతీ సర్పంచ్ మంద్రు రామకృష్ణ, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు,గ్రామ పెద్దలు వీరమాచినేని రాజశేఖర్,అక్కిన అచ్యుత రామారావు,బిక్కసాని సత్యనారాయణ అభినందనలు తెలిపారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం



# భద్రాచలం

భద్రాచలం - దుమ్ముగూడెం

## విద్య, వైద్య వ్యవసాయ రంగాలను విస్మరించిన బడ్జెట్..

**– సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి**



**భద్రాచలం, మార్చి 20 (మనం న్యూస్):** ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యా, వైద్యం, వ్యవసాయ రంగాలను పూర్తిస్థాయిలో విస్మరించారని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026,27 బడ్జెట్ పై ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా బడ్జెట్లో ప్రధానమైనటువంటి రంగాలైన విద్యా, వైద్యం, అలాగే వ్యవసాయం లాంటి వాటి కేటాయింపులు తగిన స్థాయిలో లేవని అన్నారు. మూడు లక్షల 24 వేల కోట్ల పైచిలుకు తో ప్రవేశపెట్టిన బడ్జెట్లో వైద్య రంగానికి 10 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా, కేవలం మూడు శాతం నిధులతో సరిపెట్టారని అన్నారు.విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా కేవలం ఐదు శాతంతో సరిపెట్టారని ,వ్యవసాయ రంగానికి ప్రధానమైన 70 శాతం మంది జీవిస్తున్నటువంటి వ్యవసాయ రంగానికి, ఆ స్థాయిలో నిధులు కేటాయించలేదని నర్సారెడ్డి ఆరోపించారు. అంతేకాకుండా బీసీలకు కేవలం నామ్కే వాస్తె నిధులు కేటాయించారని అన్నారు. ఈ విధంగా అన్ని వర్గాలకు తగిన స్థాయిలో నిధులు కేటాయించలేదని వాళ్ళు అనుకున్న వాళ్లకు ఉపయోగపడే వాటికి నిధులు భారీగా కేటాయించుకున్నారని ఇది సరైన విధానం కాదని నర్సారెడ్డి స్పష్టం చేశారు. ఈ దేశం బాగుపడాలన్న ఈ రాష్ట్రం బాగుపడాలన్న ప్రధానంగా కావలసినటువంటిది విద్య ఆ విద్యారంగానికి తక్కువ కేటాయిస్తే ఏ విధంగా అభివృద్ధి జరుగుతుందని ఆయన ప్రశ్నించారు., అలాగే ఈ రోజున కార్పొరేట్ హాస్పిటల్ విచ్చలవిడిగా ప్రజలను దోపిడీ చేస్తుంటే దానికి తగిన రీతిలో వైద్యరంగానికి కేటాయించాల్సిన నిధులను సరిగా కేటాయించలేదని అలాగే వ్యవసాయ రంగానికి 20 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా కేవలం 71/2 శాతం నిధుల కేటాయించారని ఇది సరైన కాదని అన్నారు. ప్రధానమైన రంగాల్ని చిన్నచూపు చూస్తూ తగిన స్థాయిలో నిధులు కేటాయించనందున ఈ బడ్జెట్ ప్రజాఅనుకులశీగా లేదని నర్సారెడ్డి స్పష్టం చేశారు.

## గతంలో మద్యం షాపులకు అనుమతులు తెలుపుతూ జరిగిన గ్రామసభ తీర్మానం పైన విచారణ జరపాలి



**భద్రాచలం అర్బన్, మార్చి 20( మనం న్యూస్ ):** భద్రాచలం గ్రామపంచాయతి పరిధిలో గతంతో మద్యం షాపులకు అనుమతులు తెలుపుతూ జరిగిన గ్రామసభ తీర్మానం పైన విచారణ జరపాలి అని కొండారెడ్ల వ్యవస్థాపక అధ్యక్షులు మూర్ల రమేష్ డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణంలో మద్యం బెల్ట్ షాప్ లను ఎత్తివేయాలి అని ,భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో వివిద శాఖల నిధులతో జరిగే అభివృద్ధి పనులపైన ప్రజా సంఘాలు , స్వచ్ఛంద సంస్థలు తో అభివృద్ధి పనుల పర్యవేక్షణ కమిటీ వేయాలి.ముందుగా మురుగ కాలువలు , కల్వర్టులు నిర్మాణానికి ప్రాధన్యత కల్పించాలి .ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ , తాతగుడి సెంటర్ ఐరన్ షాపుల , మరియు బ్యాంక్ రోడ్ లను విస్తరింపచేయాలి అని డిమాండ్ చేశారు. .ఐ సి డి ఎస్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్వాడి పాఠశాలలకు శాశ్వత బిల్డింగులను నిర్మించాలి .ప్రజలకు , ట్రాఫిక్ కి ఇబ్బంది కలిగిస్తున్న వెంకటేశ్వర కాలని , శివాలయం వద్ద , కాపునాడు బస్ షెల్టర్ వద్ద ఉన్న హోటల్స్ ను తొలగించాలి. జాతీయ , రాష్ట్ర , పంచాయతీరాజ్ రహదారుల ఫుట్పాత్ పైన అక్రమంగా ఉన్న దుకాణాలను తొలగించాలి .వివిద రహదారుల ప్రక్కన ఉన్న పాతబడిన వాహనాలను తొలగించాలి అని కోరారు. .

## సాయిబాబా మందిరం ప్రాంగణంలో చలివేంద్రం ఏర్పాటు



**భద్రాచలం, మార్చి 20( మనం న్యూస్ ):** జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా వారి మందిరంలో వేసవికాలం దృష్ట్యా ఆలయం ముందు చలివేంద్రాన్ని ఆలయ చైర్మన్ కొమ్మనాపల్లి ఆదినారాయణ ప్రారంభించారు. ప్రతి సంవత్సరం వేసవిని దృష్టిలో పెట్టుకొని ముందుగానే చలివేంద్రాన్ని శ్రీ సాయిబాబా ఆలయ కమిటీ ఏర్పాటు చేస్తున్నదని అన్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని బాబా ఆలయం పూలతో అలంకరణ భక్తులకు తీర్థ ప్రసాదాలు భోజనం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మాగంటి శ్రీనివాస వరప్రసాద్,ప్రధాన కార్యదర్శి అబ్బినేని శ్రీనివాసరావు, చారుగుళ్ల సుబ్రహ్మణ్యం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లులను ప్రారంభించిన 25వ డివిజన్ కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకటేశ్వర్లు

**ఖమ్మం, మార్చి 20(మనం న్యూస్):** సొంత ఇల్లు కట్టుకొని దానిలో కుటుంబ సభ్యుల అందరితో కలిసి ఉండాలని తన చిరకాల కోరిక నెరవేర్చినందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ ప్రభుత్వానికి, స్థానిక కార్పొరేటర్ కి ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారి ఎస్ కే యాకూబ్ బీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. లబ్ధిదారులుగా రావడం ఆ తర్వాత బిల్లులు వెంట వెంటనే పడటం ఎటువంటి ఇబ్బందులు పడకుండా శరవేగంగా ఇల్లు పూర్తి చేసుకోవడం చాలా ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు . గత కొన్ని సంవత్సరాలుగా అద్దంకి వారి వీధిలో సొంత జాగా ఉన్నా ఇల్లు కట్టుకోలేని పరిస్థితిలో అద్దెకు ఉంటూ ఉన్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని తీసుకొచ్చి పేదింటి సొంతింటి కలను నెరవేర్చడం దానిని మేము రంజాన్ మాసం ఉపవాసాల సమయంలో ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని మరో లబ్ధిదారుడు ఎస్ కే షకీల్ , రజియా అన్నారు . ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వంలో శరవేగంగా రోడ్డ విస్తీరనం, ఇందిరమ్మ ఇల్లు , డ్రైనేజీ మొదలగు పనులు జరుగుతున్నాయని అన్నారు. మంత్రి తుమ్మల అంటే అభివృద్ధిని అన్నారు .

### అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద వ్యక్తికి

## సఖి మహిళా మండలి ఆర్థిక సహాయం



**దుమ్ముగూడెం మార్చి 20 (మనం న్యూస్ ):** అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద వ్యక్తికి సఖి మహిళా సంఘం అండగా నిలిచింది.దుమ్ముగూడెం మండలంలోని గౌరారం గ్రామం మడివి. ముత్తయ్యకి గత కొన్ని రోజుల క్రితం రక్తపోటు పెరగడంతో మెదడులో ఎడమ భాగంలోని నరం చిట్లి రక్తస్రావం జరిగి ఆ ప్రదేశంలో రక్తం గడ్డకట్టింది.ఈ కారణంగా కుడి చేయి కుడి కాలు పడిపోయాయి ప్రస్తుతం మంచానికి పరిమితం అయ్యాడు.కుటుంబ సభ్యులు అప్పు చేసి ఇస్తామత ఉన్నంత వరకు వైద్యం చేయించారు. ప్రస్తుతం వైద్య ఖర్చులకు ఆర్థిక స్థోమత లేక ఆ కుటుంబం దాతల సహాయం కోసం ఎదురు చూస్తుండగా ఇది గమనించిన స్థానిక బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ నిర్వాహకులు స్పందించి గురువారం అనారోగ్యంతో బాధపడుతున్న ముత్తయ్యను పరామర్శించి ధైర్యం చెప్పి వైద్య ఖర్చుల నిమిత్తం కొంత ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందించింది. ముత్తయ్య దీన పరిస్థితిని బిఎల్ఎఫ్ నిర్వాహకుల ద్వారా తెలుసుకున్న భద్రాచలం సఖీ మహిళా మండలి సభ్యులు శుక్రవారం ముత్తయ్య ఇంటికి వచ్చి పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం 2000 రూపాయలు, బియ్యం,నిత్యావసర సరుకులు,కూరగాయలు సహాయంగా అందించి ఆ కుటుంబానికి అండగా నిలిచింది.ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ సున్నం రమేష్, గ్రామ పెద్దలు శ్యామల సూర్యనారాయణ,మడివి నారాయణ,సఖీ మహిళా మండలి సభ్యులు యాశం ఈశ్వరమ్మ, కుంజా రమాదేవి, కొమరం సత్యవతి, తుష్టి లక్ష్మి, మిడియం రంజిత, కారం ప్రియాంక, మిడియం శాంతి, సిరిసాని స్వప్న, కొమరం నిర్మల, కారం రామమ్మ, మడివి జ్యోతి, మౌనిక, కుంజా దుర్గ,భూక్యా హేమలత తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన గౌరిశెట్టి నాగభూషణం





**ఆళ్లపల్లి, మార్చి 20 (మనం న్యూస్):** మండల కేంద్రంలోని ముస్లిం సోదరులకు గౌరిశెట్టి నాగభూ షణం, భారతి దంపతులు ఆధ్వర్యంలో శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని హిందూ ముస్లింలు ఎటువంటి కులమాత భేదాలకు తావివ్వకుండా అన్నదమ్ములలో కలిసిమెలిసి ఉండడం ఆనందించదగ్గ విషయమని ఆయన అన్నారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఎంతో ఆనందాన్ని కలగజేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరిశెట్టి శ్రీనివాసరావు, విజయ లలిత దంపతులు, ఎస్సై సోమేశ్వర్, సర్పంచ్ వాసం సుస్మిత, ఉప సర్పంచ్ సయ్యద్ ఆరిఫ్, ముస్లి మత పెద్దలు సయ్యద్ హఫీజ్, ఎండీ.అతహార్, ఎండీ.నయీమ్, సయ్యద్ యూనుస్ పాషా, ఎండీ.హైమద్, ఎండీ.ఫయీమ్, సయ్యద్ సాబీర్, అయ్యూబ్, తదితరులు పాల్గొన్నారు.



# చర్ల

చర్ల మేజర్ పంచాయతీ - చర్ల మండలం

## పెద్దల కృషి ఫలితమే చర్ల అభివృద్ధికి కారణం

**- మనుషులు కాదు వారు చేసిన పనులే శాశ్వతం**
**- ఉగాది ఆత్మీయ పురస్కార సత్కార సభలో న్యాయవాది సతీష్**



**చర్ల, మార్చి 20 (మనం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తన తండ్రి సివికే రావు వంటి పెద్దల కృషి ఫలితం గానే నేడు చర్ల మండలం అభివృద్ధి దశలో పయనిస్తోందని హైకోర్టు న్యాయవాది, సి వి కె రావు కుమారుడు సివి సతీష్ అన్నారు. గురువారం ఉగాది పండుగ సందర్భంగా చర్ల ఆవిర్భవించిన దగ్గర నుండి అభివృద్ధికి విశేష కృషి చేసిన 15 మంది ప్రముఖులను స్మరించుకుంటూ నిర్వహించిన కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులను సన్మానించేందుకు ఏర్పాటు చేసిన ఆత్మీయ పురస్కార సత్కార సభ చింతూరి వెంకటరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ మనుషులు శాశ్వతం కాదని వారు చేసిన పనులే శాశ్వతంగా చరిత్రలో నిలిచిపోతాయన్నారు. పెద్దల కృషి ఫలితంగానే నేడు చర్ల ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. కళాశాల ఏర్పాటు, తాలిపేరు ప్రాజెక్ట్ నిర్మాణ విషయంలో ఇక్కడ ప్రముఖుల పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. వీరిని స్మరించుకుంటూ ఇంతటి చక్కటి కార్యక్రమం నిర్వహించడం చర్లవాసులకే గర్వకారణమని పేర్కొన్నారు. సివికే రావు కళారంగాన్ని రాష్ట్రవ్యాప్తం చేయడంలో కీలక పాత్ర పోషించారని, ఈ 15 మందితో పాటు ఆయన కూడా విద్యా, వైద్యం, వ్యవసాయ రంగాలను కంటికి రెప్పలా కాపాడుకున్నారని గుర్తుచేసారు. సమాజంలో మార్పులు, అభివృద్ధిని చేయడంలో వీరి పాత్రే కీలకమన్నారు. ప్రతి మనిషిలో చెడు మంచి ఉంటాయని, చెడును వదిలేసి మంచిది గుర్తించి దానిని ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. సమాజం అభివృద్ధి చెందాలంటే మేడలు, మిద్దలు ఉండాల్సిన అవసరం లేదని, మంచి మనసు ఉంటే చాలన్నారు. శతాబ్దాల కాలంగా ఇక్కడి గిరిజన, గిరిజనేతరులు కలిసి మెలిసి జీవనం సాగించడంలో పెద్దల పాత్ర కీలకమన్నారు. వారి అడుగు జాడలలో పయనించడమేకాకుండా ఆచారాలను, సంప్రదాయాలను ముందు తరం వారు కూడా పాటించాలని కోరారు. అనంతరం 15 మంది ప్రముఖుల కుటుంబ సభ్యులకు శాలాలతో సత్కరించారు. పత్రికా రంగంలో విశేష కృషి చేస్తున్న సీనియర్ పాత్రికేయులు జవ్వాది మురళికృష్ణ, సి ఎల్ నారాయణ, కొంగూరి రమణారావు, బొబ్బిలిపాటి రవి కిరణ్, కోడిరెక్కల వెంకటేశ్వర్లను శాలువలతో సత్కరించి జ్ఞాపకాలను బహుకరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, సివికే రావు పెద్ద కుమారుడు సివి రమణ, ఇర్రంకి ఉదయ ప్రభాకర్, కృష్ణంరాజు, యలమంచి రవికుమార్, బండారు రామకృష్ణ, శేశెట్టి సాంబయ్య, కొంగూరి రమణారావు, చీమలమర్రి మురళీకృష్ణ, కొత్తపల్లి రామాంజనేయులు, పెద్దాడ ఆశాలత తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ఎన్నికల వాగ్దానాలు, కార్మిక సంక్షేమాన్ని విస్మరించిన బడ్జెట్

**- సిఐటియు జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మాచారి**



**చర్ల, మార్చి 20 (మనం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం 3 లక్షల 24 వేల కోట్ల రూపాయలతో ప్రవేశపెట్టిన భారీ బడ్జెట్ ఎన్నికల వాగ్దానాలను పూర్తిగా విస్మరించిందని సిఐటియు జిల్లా కమిటీ విమర్శించింది. రాష్ట్ర బడ్జెట్ పై సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి స్పందించారు. ఎన్నికల ముందు కార్మికులకు వేతనాలు పెంచుతామని మేనిఫెస్టోలో ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికి మూడు సార్లు బడ్జెట్ పెట్టినప్పటికీ కార్మికుల వేతనాలు పెంచలేదని విమర్శించారు. మధ్యాహ్న భోజన పథకం, గ్రామపంచాయతీ, అంగన్వాడి, ఐకెపి, వివో ఏ, డైలీ వేజ్ ఔట్సోర్సింగ్, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు ఇలా అనేక రంగాల కార్మికులకు రూ.10 వేల నుండి రూ. 26 వేల వరకు వేతనాలు పెంచుతామని ఎన్నికల ముందు గొప్పగా ప్రకటించిన ప్రభుత్వం బడ్జెట్లో మాత్రం కేటాయించలేదని పేర్కొన్నారు. షెడ్యూల్డ్ పరిశ్రమల కార్మికుల వేతనాల పెంపుదల గురించి కూడా బడ్జెట్ విస్మరించిందని, కార్మిక సంక్షేమానికి కేవలం 900 కోట్లు మాత్రమే కేటాయించటం కార్మికుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేకతకు నిదర్శనంగా ఆయన పేర్కొన్నారు. ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ. 12 వేలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం బడ్జెట్లో 12 పైసలు కూడా కేటాయించలేదని ఇది కార్మికులను మోసం చేసే బడ్జెట్ మండిపడ్డారు. అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లుగా సింగరేణి కార్మికుల కష్టార్జితాన్ని సివిల్ సర్వీస్ అభ్యర్థుల కోసం ఖర్చుపెట్టిన ప్రభుత్వం అదే సింగరేణి లాభాలకు కారణమైన కాంట్రాక్ట్ కార్మికుల జీతాల పెరుగుదల గురించి మాత్రం నోరు విప్పలేదని విమర్శించారు. 2011 నుంచి రాష్ట్రంలో షెడ్యూల్డ్ పరిశ్రమల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికుల వేతనాలు పెరగలేదని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దున్నపోతు మీద వాన పడిన చందంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కార్మికులకే కాకుండా ఈ బడ్జెట్ మహిళలకు, రైతులకు ఇచ్చిన వాగ్దానాలను సైతం విస్మరించిందన్నారు. మహిళలకు నెలకు 2500, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12500, రైతు భరోసా 15000 ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు కేవలం రైతు భరోసా 12 వేలకే పరిమితం చేసిందని, మహిళలు, వ్యవసాయ కూలీల హామీని పూర్తిగా మర్చిపోయిందని సిఐటియు విమర్శించింది. గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం నిధులు కోత పెట్టిందని అందుకని రాష్ట్ర బడ్జెట్లో ఏమాత్రం నిధులు పెంచలేదని ఫలితంగా గ్రామీణ ఉపాధి హామీ చట్టం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దొంగ వైఖరిని అనుసరిస్తోందని వెల్లడించారు. బడ్జెట్‌ను ప్రజా అనుకూల బడ్జెట్ గా మార్చాలని, కార్మికులకు ఇచ్చిన హామీల అమలకు బడ్జెట్ ను సవరించి నిధులు కేటాయించాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు కోసం సిఐటియు పోరాటాలు నిర్వహిస్తోందని, ఈ పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని సిఐటియు తెలిపింది. మాటల గారడీ తప్ప బడ్జెట్లో మార్పు ఏమీ లేదని విమర్శించింది.

## ఏజెన్సీ ప్రధాత జైపాల్ సింగ్ ముండాకు ఘన నివాళి



**చర్ల, మార్చి 20 (మనం న్యూస్) :** ఏజెన్సీ ప్రదాత 5, 6 షెడ్యూల్డ్ సృష్టికర్త జైపాల్ సింగ్ ముండా 56 వ వర్ధంతి తుడుందెబ్బ కార్యాలయం వద్ద గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జివిస్పి రాష్ట్ర అద్యక్షుడు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ జై పాల్ సింగ్ ముండా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నేతృత్వంలోని ఇండియన్ కాన్స్టిట్యూషన్ అసెంబ్లీ సభ్యునిగా ఆదివాసి తెగల అభివృద్ధి కోసం రాజ్యాంగంలో ఐదు, ఆరు షెడ్యూల్ రూపకల్పన చేసిన ఆదివాసీ మేధావి అని తెలిపారు. ఆదివాసీ జాతికి ముండా చేసిన సేవలను కొనియాడారు. ఆదివాసీ జాతి జై పాల్ సింగ్ ముండా ను స్పూర్తి గా తీసుకొని యావత్తు ఆదివాసి సమాజం 5, 6 షెడ్యూల్ లో ఉన్న యువత ప్రజలు స్పూర్తి తో ఉద్యమాలు కొనసాగించాలని పిలుప ౹నిచ్చారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఏజెన్సీ చట్టాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ఆదివాసీ పౌరుడిపై ఉందని గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూనెం వరప్రసాద్, కలం శ్రీను, మడప అనిల్ కుమార్, యలగల త్రిమూర్తులు, యలకం ఆదినారాయణ, ఇర్ప పండు, కలం వేణు పాల్గొన్నారు.

## అంబులెన్స్ లో మహిళ ప్రసవం



**చర్ల, మార్చి 20 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం చిన్నమిడిసిలేరు గ్రామానికి చెందిన కుంజ దీప్తి పుట్టినొప్పులతో బాధపడుతూ 108 వాహనంలో ప్రసవించింది. దీప్తి పురిటి నొప్పులతో బాదపడుతున్న సమాచారం అందుకున్న 108 సిబ్బంది హుటాహుటిన గ్రామానికి చేరుకొని సత్యనారాయణపురం ప్రాదమిక ఆరోగ్యకేంద్రంకు తరలించే సమయంలో మార్గం మధ్యలోనే ఆడబిడ్డకు జన్మనిచ్చింది. పైలట్ మురళి, ఈఎంటి రాధ దీప్తికి పురుడుపోసారు. అనంతరం వారిని వైద్యశాలకు తరలించారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని వైద్యులు నగేష్ తెలిపారు.

## వాహనానికి నిప్పుపెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు



**చర్ల, మార్చి 20 (మనం న్యూస్) :** మండలంలోని తేగడ గ్రామంలో ఇంటి ఎదుట నిలిపి ఉంచిన వాహనానికి నిప్పు పెట్టిన ఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. బోదిరెడ్డి అశోక్ కుమార్ టాటా ఏస్ ట్రాలీ వాహనం ద్వారా ఉపాది పొందుతున్నాడు. గురువారం రాత్రి యదావిదిగా వాహనాన్ని ఇంటిముందు పార్కింగ్ చేసి నిద్రకుఉపక్రమించాడు. ఈ నేపథ్యంలో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో వాహనం దగ్ధమయింది. తానంటే గిట్టనివారే నిప్పు పెట్టి ఉంటారని అశోక్ వాపోయాడు. సమాచారం అందుకున్న సిఐ రాజువర్మ సంఘటనా ప్రాంతానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ఆటో స్టాండ్‌కు స్థలం కేటాయించాలి

**-12 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని బడ్జెట్లో ప్రకటించాలి**
**- తహశీల్దార్ కు వినతి పత్రం అందచేసిన ఆటో యూనియన్**



**చర్ల, మార్చి 20 (మనం న్యూస్) :** మండల కేంద్రంలో ఆటో స్టాండ్ నిర్వహణకు స్థలం కేటాయించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రకటించిన విధంగా ఆటో కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని అందుకుగాను బడ్జెట్లో నిధులు కేటాయించాలని శ్రీ గణేష్ ఆటో యూనియన్ సిఐటియు మండల అద్యక్షుడు పామార్ బాలాజీ డిమాండ్ చేసారు. ఈ మేరకు తహసీల్దార్ ఎం శ్రీనివాసరావు కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి మచ్చా రామారావు మద్దతు తెలియచేసారు. ఆటో యూనియన్ మండల అధ్యక్షులు పామార్ బాలాజీ మాట్లాడుతూ ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఆటో డ్రైవర్ల కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని, ఇందుకు గాను సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్ల కుటుంబాలతో పాటు ప్రయాణికుల సంక్షేమానికి ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం వల్ల ఆటో డ్రైవర్ల ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు ప్రభుత్వం అనేక రకాలుగా టాక్స్ లను పెంచిందని ఆందోళన వ్యక్తం చేశారు. పెంచిన టాక్స్ రద్దు చేయాలని, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. చర్ల మండల కేంద్రం రోజురోజుకీ విస్తరిస్తోందని ఈ విస్తరణ అనుగుణంగా చర్ల బస్టాండ్ సెంటర్, ఇతర ప్రధాన సెంటర్లలో ఆటో స్టాండ్ల నిర్వహణకు స్థలాలు కేటాయించాలని కోరారు. నిరుపేదలైన ఆటో డ్రైవర్లకు ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసారు. తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ ఆటో యూనియన్ మండల కమిటీ సిఐటియు నాయకులు నాగరాజు, వెంకట్రావు, పోతురాజు, సతీష్, అశోక్, తులసి విజయ్, సంజీవ్, ప్రసాద్, సత్తిరాజు, సంపత్, వెంకటేష్, పవన్, కిషోర్ నరసింహారావు, రాజు, ప్రసాద్ పాల్గొన్నారు.

మనం



# మణుగూరు

మణుగూరు మున్సిపాలిటీ - మణుగూరు మండలం - అశ్వాపురం

## రాష్ట్ర యస్ సి, యస్ టి కమిషన్ చైర్మెన్‌ను కలసిన టిబిజికెయస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి



**మణుగూరు, మార్చి 20(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య భద్రాచలం పర్యటనకు వచ్చిన సందర్భంగా శుక్రవారం సారపాక ఐటీసీ గెస్ట్ హౌస్‌లో మణుగూరు ఏరియా టిబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు ఆయనను మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు.ఏరియాలో స్థానిక సమస్యలు, కార్మికుల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలను ఆయన దృష్టికి తీసుక వెళ్లినట్టు ఆయన తెలిపారు.. ఏరియాలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలకు సంబంధించిన కన్వేయర్ ఆపరేటర్, పంప్ ఆపరేటర్ సర్ఫేస్, అండర్ గ్రౌండ్, ఎక్స్ ప్లోజివ్ క్యారిర్, హెల్పర్, కేబుల్ మెన్, అసిస్టెంట్ చైన్ మెన్, చైన్ మెన్, ఈ. పి. జి. హెచ్, జనరల్ అసిస్టెంట్ హెచ్. ఈ. యం, యం కేటగిరీల బ్యాక్ లాగ్ పోస్ట్ లు సుమారు 132 వరకు ఏరియాలో పెండింగ్ లో ఉన్నాయని అర్హత గల కార్మికులు ఏరియాలో ఆయా గనులు, డిపార్ట్ మెంట్ లలో విధులు నిర్వహిస్తున్నారని ఆసక్తి గల కార్మికుల నుంచి దరఖాస్తులు స్వీకరించి బ్యాక్ లాగ్ పోస్ట్ లను భర్తీ చేయించాలని ఆయన తెలియచేశారు సింగరేణి వ్యాప్తంగా రీజియన్ ల వారిగా సమీక్ష సమావేశాలు నిర్వహించి కార్మికులు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలను పరిష్కరించాలని కోరారు.. మారుపేర్ల సమస్య తో విజిలెన్స్ కేసులు పరిష్కారం కాక అనేక ఏళ్లుగా ఉద్యోగ అవకాశం కోసం ఎదురు చూస్తున్న కార్మిక కుటుంబాలు ఉన్నాయని వన్ టైమ్ సెటిల్ మెంట్ కింద వాటిని పరిష్కరించి వారందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో చొరవ చూపాలని తెలిపారు. అనేక ఏళ్లుగా కార్మికుల పై పెండింగ్ లో ఉన్న ఛార్జీ షీట్ లను ఎత్తి వేయించాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో బ్రాంచి నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వర రావు సుద్దాల సంపత్ కుమార్, పి కె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన తహశీల్దార్, ఎస్ఐ, ఎంపీడీవో..



**కరకగూడెం, మార్చి 20(మనం న్యూస్):** ముస్లిం సోదర సోదరీమ ణులకు కరకగూడెం ఎస్సై పివి నాగేశ్వరరావు, ఎంపీడీవో దేవ వరకుమార్, తహశీల్దార్ కాంతయ్య పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ముస్లిం సోదరులు ఈ పవిత్ర పండుగను కుటుంబ సభ్యులతో కలిసి అనందంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.రంజాన్ మాసంలో ముస్లీం సోదరులు చేసిన కఠిన ఉపవాస దీక్షలను ఈద్-ఉల్-ఫితర్ పండుగతో ముగిస్తారని అన్నారు.ఈ రంజాన్ పండుగ సందర్భంగా ప్రజలందరూ సోదర భావాన్ని కలిగియుండి సుఖసంతోషాల తో,ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని కోరారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం అందజేసిన మున్నూరుకాపు సంఘం



**అశ్వాపురం, మార్చి 20 ( మనం న్యూస్ ):** మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామానికి చెందిన మున్నూరుకాపు సంఘం నాయకుడు బొమ్మరాత రామయ్య మాతృమూర్తి భిక్షమమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె దశ దిన కర్మలకు మున్నూరుకాపు సంఘం సభ్యులు శుక్రవారం మృతురాలి కుమారుడికి 14300 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు కమటం వెంకటేశ్వరరావు,సభ్యులు రాగం మల్లయ్య, సుంకర సురేందర్,కమటం రంగన్న, సురేష్, భాస్కర్,ఆవుల రవి,మా నాది మల్లయ్య,తోట నర్సయ్య,దండి రాములు,తులసి అశోక్ ,బచ్చు వెంకటరమణ,కమటం వీరన్న, బ్రహ్మనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వెల్లివిరిసిన మతసామరస్యం

**- సింగరేణి మణుగూరు ఏరియా ఓసి-2 లో బేస్ వర్క్ షాప్ లో రంజాన్ నెల ఉపవాస దీక్షలు**



**మణుగూరు, మార్చి 20(మనం న్యూస్):** ఉగాది పర్వదినం సందర్భంగా గువారం నాడు మతసామరస్యం వెల్లి విరిసింది హిందూ ముస్లిం భాయి భాయి అంటూ ఏర్పాటు చేసుకున్న పరస్పర విందు కార్యక్రమాలతో పరస్పరం గౌరవించుకున్నారు .రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా ప్రతి సంవత్సరం ఉపవాస దీక్షలో పాల్గొన్న ముస్లిం సోదరులకు హిందూ క్రిస్టియన్ కార్మిక సోదరులు ఒకరోజు ఎంపిక చేసుకుని ఫ్రూట్స్ కిట్ అందజేస్తారు అందుకు ప్రతిగా ముస్లిం సోదరులు రంజాన్ నెల ప్రత్యేక వంటకం ఖీర్ ఖుర్మా సేమియా విందు ఏర్పాటు చేస్తారు. ఆ సామరస్య స్నేహపూర్వక కార్యక్రమాన్ని బేస్ వర్క్ షాప్ లో కొనసాగిస్తూ ఘనంగా నిర్వహించారు మెయింటెనెన్స్ సెక్షన్ ఉద్యోగి కార్మిక నాయకులు షేక్ అబ్దుల్ రవూఫ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పీకే ఓ సి ప్రాజెక్ట్ ఇంజనీర్ జె వీరభద్రుడు ముఖ్యఅతిథిగా రక్షణ అధికారి అడిషనల్ మేనేజర్ ఎం లింగ బాబు విశిష్ట అతిథిగా పాల్గొని కార్యక్రమానికి వన్నెతెచ్చారు ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ మన కులం మతం ఏదైనా మనం అందరం ఈ సింగరేణి తల్లి బిడ్డలమేనని ఒకే కుటుంబం ఒకే లక్ష్యం ఒకే గమ్యం అన్న సింగరేణి స్ఫూర్తితో ఐకమత్యంగా సంస్థ పురోగతికి కృషి చేయాలని ఇదే ఐక్యతను కొనసాగించాలని ఆకాంక్షించారు మత సమరస్యానికి ఇఫ్తార్ విందు ప్రతీక అన్నారు. అనంతరం ఒకరికొకరు అలింగనం చేసుకుని సంతోషం పంచుకున్నారు అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ముస్లిం సోదరులకు ముందస్తు ఈద్-ఉల్- ఫితర్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్లు బేస్ వర్క్ షాప్ ఇన్ చార్జ్ శ్రీనివాస్, మెయింటినెన్స్ సెక్షన్ ఇంచార్జ మనోహర్, వెంకటేశ్వరరావు, శ్రావణ్ , ఎలక్ట్రికల్ డిసి సెక్షన్ ఇన్ చార్జ్ ఇస్లావత్ సతీష్ ఉద్యోగులు మొహమ్మద్ ఇషాక్, జీవరత్నం ,గౌస్, సిహెచ్ వెంకటేశ్వర్ రావు, డివి, శ్రీనివాస్, , రమణ (ఫోర్ మెన్) యాకూబ్ పాషా,అంజాద్,దీపక్,శ్రీకర్,రమేష్, ప్రసాద్, నవీన్, మన్సూర్ అలీ, ఇమామ్, రహీముద్దీన్, మెయింటెనెన్స్ సెక్షన్, డిసి సెక్షన్, టైర్ సెక్షన్, డోజర్ సెక్షన్, టైర్ సెక్షన్ ఉద్యోగులు కాంట్రాక్టు వర్కర్స్ పాల్గొన్నారు.

# పేలిన డ్రోన్ బ్యాటరీ.. భయాందోళనలకు గురైన ప్రజలు



**గుండాల,మార్చి 20 (మనం న్యూస్) :** గుండాల మండలం పరిధిలోని కొమ్ముగూడెం గ్రామంలో వాగబోయిన నరసింహారావు ఇంట్లో పేలిన డ్రోన్ బ్యాటరీ వివరాల్లోకెళ్తే నరసింహారావు అనే రైతు, ఎస్ ఎ జి, కంపెనీ ద్వారా డ్రోన్ ని అప్పు చేసి ముగ్గురు రైతులు నాలుగు లక్షల రూపాయలు కు కొనుగోలు చేయడం జరిగింది, డ్రోన్ ప్రాబ్లం ఉండటం వలన డ్రోన్ నుంచి బ్యాటరీ వేరు చేసి ఉదయం వరంగల్ తీసుకుని వెళ్దామని ఉన్న క్రమంలో ఉదయం 8:30 గంటల సమయంలో డ్రోన్ నుంచి అకస్మాత్తుగా మంటలు వచ్చి పెద్ద శబ్దంతో ఒక్కసారి ప్రజలు ఉల్కి పడేలా పేలడం దాని పక్కనే ఉన్న డ్రోన్ చార్జర్ కూడా మంట అంటుకొని చార్జర్ కూడా కాలిపోవడం జరిగింది ఇంటి దర్వాజా కూడా నిప్పు అంటుకోవడం జరిగింది ఉదయం కావడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండి వెంటనే ఇంటికి అంటుకున్న మంటలను ఆర్పడం జరిగింది, ఈ ప్రమాదం వలన రైతు ఒక్కొక్కరికి బ్యాటరీ 60 వేల రూపాయలు చార్జర్ 50వేల రూపాయలు లక్ష పదివేల రూపాయలు నష్టం వాటిల్లందని ప్రభుత్వం ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరం



**అశ్వాపురం, మార్చి 20 ( మనం న్యూస్ ):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన హెల్త్ మిషన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రభుత్వ వైద్యులు గైనకాలజిస్ట్ డాక్టర్ సునీత, పిల్లల వైద్యురాలు డాక్టర్ సాధన, కంటి వైద్యులు డాక్టర్ కేశవరావు, జనరల్ మెడిసిన్ వైద్యులు డాక్టర్ ఝూనవి, ఎముకల వైద్యులు డాక్టర్ నరసింహారావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ సంకీర్తన, డాక్టర్ శివకుమార్ పాల్గొని, శిబిరానికి హాజరైన 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వారిలో కొందరికి మెరుగైన వైద్యం కోసం జిల్లా స్థాయి ఆసుప త్రులకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం సర్పంచ్ బానోత్ సదర్ లాల్, ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యా సేవలకు ఉగాది పురస్కారం



**మణుగూరు, మార్చి 20(మనం న్యూస్):** తెలుగు నూతన సంవత్సరాది పర్వదినమైన ఉగాది పండుగ సందర్భంగా గురువారం రాత్రి ఖమ్మంలో ప్రముఖ ఉపాధ్యాయుడు గోరింట్ల సురేష్ బాబు శ్రేయాస్ ఉగాది పురస్కారంబి 2026 అందుకున్నారు .ఆ సంస్థ వివిధ విభాగాలకు సంబంధించి ఉగాది పురస్కారాలు అందించగా, సురేష్ చేస్తున్న విద్యా సేవలకు గాను విద్యా సేవా పురస్కారానికి, మణుగూరులో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉంటూ, అనేక సంవత్సరాలుగా ఆన్లైన్లో టెట్ విద్యార్థులకు ఉచితంగా విద్యను బోధిస్తున్నందుకుగాను సురేష్ ని ఆ సంస్థ ఎంపిక చేసింది. సంస్కృతి, సంప్రదాయం, ప్రతిభ కు ప్రత్యేకగా ఈ అవార్డుని ఖమ్మం



వందనం రోడ్డులోనే, ఆ సంస్థ కార్యాలయంలో ప్రముఖ సినీ గాయకురాలు సునీత, వర్ధమాన నటి మీనాక్షి చౌదరి, సామాజిక సినీ రంగాలకు చెందిన ఇతర ప్రముఖుల, నిర్వాహకుల చేతుల మీదుగా సురేష్ ఈ అవార్డుని అందుకున్నారు. కాగా అవార్డు అందుకున్న గోరింట్ల సురేష్ బాబును తోటి ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు సభ్యులు అభినందించారు.

# శ్రీరాంపురం ఎస్టీ కాలనీ గుంపులో సీడీపీవో పర్యటన

**- అంగన్‌వాడీ సౌకర్యాల లేమిపై ఆరా.. గర్భిణులు, బాలింతల కష్టాలపై స్పందన**

**- నూతన కేంద్రం ఏర్పాటుకు ఐటీడీఏకు ప్రతిపాదనలు**



**బూర్గంపహాడ్, మార్చి 20 (మనం న్యూస్):** మండల పరిధిలోని సారపాక పంచాయతీ శ్రీరాంపురం ఎస్టీ కాలనీ గుంపులో ఐసీడీఎస్ సీడీపీవో రేవతి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలోని చిన్నారుల ఆరోగ్య పరిస్థితులు, గర్భిణులు మరియు బాలింతలకు అందుతున్న సౌకర్యాలను ఆమె స్వయంగా పరిశీలించారు. శ్రీరాంపురం ప్రధాన కాలనీలో అంగన్‌వాడీ సెంటర్ ఉన్నప్పటికీ, ఎస్టీ కాలనీ గుంపు అక్కడికి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉంది. దీంతో పౌష్టికాహారం తీసుకోవడానికి వెళ్లడం గర్భిణులకు, బాలింతలకు శాపంగా మారింది. ఈ సమస్యను గుర్తించిన సీడీపీవో, సూపర్వైజర్ సక్కుబాయితో కలిసి కాలనీవాసులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్న అనంతరం అక్కడికక్కడే 'టేక్ హోమ్ రేషన్' పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీడీపీవో రేవతి మాట్లాడుతూ.. ఈ గుంపులో 65 కుటుంబాలు, 265 మంది జనాభా ఉన్నారు. ఇక్కడ నలుగురు గర్భిణులు/బాలింతలు, 15 మంది చిన్నారులు ఉన్నట్లు గుర్తించాము. వీరి సౌకర్యార్థం నూతన అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని ఇప్పటికే రెండుసార్లు ఐటీడీఏ పీవోకు మరియు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాము అని తెలిపారు. కేంద్రం మంజూరయ్యే వరకు ఇక్కడి వారికి సేవలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సులోచన, గర్భిణులు, బాలింతలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీసు అవుట్‌పోస్టే ఆమె నివాసం.. ఎవరో తెలియని వృద్ధురాలి దీనగాథ!

**- సారపాక వంతెన వద్ద మకాం.. భాష తెలియక వీడని చిక్కుముడి**

**- ఎవరి సహాయం కోరదు.. స్వయంగా వండుకుంటూ జీవనం**

**బూర్గంపహాడ్, మార్చి 20(మనం న్యూస్):** పోలీసులు పహారా కాసే అవుట్‌పోస్ట్ క్యాబిన్.. కానీ ఇప్పుడు ఒక అభాగ్యురాలికి ఆశ్రయంగా మారింది. బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక వంతెన సమీపంలో ఉన్న ఒక పాత పోలీసు అవుట్‌పోస్ట్‌ను ఓ వృద్ధురాలు తన నివాసంగా మార్చుకుంది. ఎక్కడ నుండి వచ్చిందో.. ఏ ఊరో తెలియదు కానీ, గత కొంతకాలంగా ఆమె అక్కడే జీవనం సాగిస్తోంది. సాధారణంగా ఇలాంటి వారు ఇతరుల సహాయం కోరడం లేదా యాచించడం చేస్తుంటారు. కానీ ఈ వృద్ధురాలు మాత్రం అందుకు భిన్నం. తన దగ్గరున్న చిన్నపాటి గిన్నెలతో స్వయంగా భోజనం వండుకుంటూ, తన పరిసరాలను ఎంతో శుభ్రంగా ఉంచుకుంటోంది. ఎవరినీ ఏమీ అడగకుండా తన పని తాను చేసుకుంటూ ఉండటం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. స్థానికులు ఆమె వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించగా, ఆమెకు తెలుగు భాష రాకపోవడంతో ఆటంకం ఏర్పడుతోంది. ఆమె ఏదో పరాయి భాష మాట్లాడుతుండటంతో ఆమెది ఏ ప్రాంతం? ఎందుకు ఇక్కడికి వచ్చింది? అనే వివరాలు సేకరించడం ఎవరికీ సాధ్యం కావడం లేదు. అధికారులు లేదా



స్వచ్ఛంద సంస్థలు స్పందించి, ఆమె వివరాలు కనుగొని సరైన ఆశ్రయం కల్పిస్తే బాగుంటుందని స్థానికులు కోరుతున్నారు.

# అత్యవసర పరిస్థితులలో 108 సేవలను వినియోగించుకోవాలి..

**ఆళ్లపల్లి, మార్చి 20 (మనం న్యూస్):** అత్యవసర పరిస్థితులలో 108 సేవలను వినియోగించుకోవాలని కొత్తగూడెం జిల్లా 108 వాహన సమన్వయకర్త సతీష్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా మండలంలో 108 వాహనం సిబ్బంది అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకొని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ మండలం కావడంతో 108 వాహన సిబ్బంది నిత్యం రోగులకు అందుబాటులో ఉండాలని, ఎండాకాలం సమీపిస్తుండడంతో వాహనంలో కావలసిన ఓ ఆర్ ఎస్, గ్లూకోజ్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచలని సూచించారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది భాగ్యమ్మ, ఆకాశ, సునీల్ కుమార్, శ్రీ హర్ష పాల్గొన్నారు.



# గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య...

**ఆళ్లపల్లి, మార్చి 20 (మనం న్యూస్):**

కుటుంబ కలహాలతో గడ్డి మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆళ్లపల్లి మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పెద్ద వెంకటాపురం పంచాయతీ పాలగుంపు గుత్తి కోయ కుటుంబానికి చెందిన గొగ్గల సమ్మయ్య 55సం నిత్యం మద్యం తాగి భార్యతో గొడవ పడుతుండేవాడని అతని భార్య రోజా కూతురుతో కలిసి రెండు రోజుల క్రితం స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేస్తానని అనడంతో సమ్మయ్య భయంతో ఇంట్లోంచి వెళ్లిపోవడం జరిగిందని తెలిపారు. గతంలో సైతం సమ్మయ్య భార్యతో గొడవ పడినప్పుడు ఇంట్లోంచి వెళ్లి మరల తిరిగి వచ్చేవాడని అదేవిధంగా ఈసారి కూడా వస్తాడని రెండు రోజులు ఎదురు చూడడం జరిగిందని అన్నారు. ఇదే క్రమంలో శుక్రవారం ఆ గ్రామానికి చెందిన ఇద్దరు ఇప్ప పువ్వులు ఏరుకునేందుకు పంట చేనులలోకి



వెళ్ళగా సమ్మయ్య తన చేనులోని గుడిసెలో విగత జీవితం ఉండడం చూసి గ్రామస్తులకు సమాచారం అందించారు. సమ్మయ్య చనిపోయిన విషయాన్ని గ్రామస్తులు స్థానిక ఎస్సై సోమేశ్వర్ కు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సమ్మయ్య మృతి చెందిన గుడిసె పక్కనే గడ్డి మందు డబ్బా ఉండడంతో రెండు రోజుల క్రితమే ఆ గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకుని ఉంటాడని అనుమానం వ్యక్తం అవుతోంది.

మనం



# పినపాక

**పినపాక - కరకగూడెం - ఆళ్లపల్లి - గుండాల- బూర్గంపాడు**

# నవోదయ ఫలితాల్లో 'ప్రగతి' ప్రభంజనం

**- ప్రవేశ పరీక్షలో అయాన్ వేదిక్‌కు స్టేట్ 4వ ర్యాంక్**

**- విద్యార్థిని ఘనంగా సన్మానించిన పాఠశాల యాజమాన్యం**



**బూర్గంపహాడ్ మార్చి20(మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండలం సారపాకలోని ప్రగతి పాఠశాల విద్యార్థులు నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో పాఠశాలకు చెందిన బర్ల అయాన్ వేదిక్ ఓవరాల్‌గారాష్ట్ర స్థాయి నాలు గోవ ర్యాంక్ సాధించి సత్తా చాటాడు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ సానికొమ్ము చైతన్య ఆధ్వర్యంలో విద్యా ర్థికి, వారి తల్లిదండ్రులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ చైతన్య మాట్లాడుతూ.. అయాన్ వేదిక్ సాధించిన విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ఈ ఘనత సాధ్యమైందని కొనియాడారు. భవిష్యత్తులో అయాన్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని ఆయ న ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మి ప్రసన్న మాట్లాడు తూ.. అయాన్ వేదిక్ మొదటి నుండి చదువులో ఎంతో ప్రతిభ కనబరిచేవాడని, అతని కృషి పాఠశా లకు, సమాజానికి గర్వకారణమని పేర్కొన్నారు. తాను కూడా నవోదయ విద్యార్థినేనని గుర్తుచేసు కుంటూ, నవోదయ పాఠశాలలో విద్యార్థులకు లభించే అవకాశాలను ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మోరంపల్లి బంజర పీహెచ్‌సీలో మెగా వైద్య శిబిరం విజయవంతం

**- 100 రోజుల ప్రజాపాలనలో భాగంగా ఏర్పాటు**

**- 413 మంది రోగులకు వైద్య పరీక్షలు, ఉచితంగా మందుల పంపిణీ**



**బూర్గంపహాడ్ , మార్చి 20 (మనం న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రజాపాలనలో భాగంగా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోరంపల్లి బంజర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో శుక్రవారం భారీ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీమతి డాక్టర్ స్పందన, పీహెచ్‌సీ డాక్టర్ పావని ఆధ్వర్యంలో జరగగా, గ్రామ సర్పంచ్ సుభద్ర జ్యోతి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో మొత్తం 413 మంది రోగులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ మెగా శిబిరంలో పలువురు స్పెషలిస్ట్ డాక్టర్లు తమ సేవలను అందించారు. ఈ సందర్భంగా ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో డాక్టర్ బి. ప్రియాంక (పిల్లల నిపుణులు), డాక్టర్ బి. స్నేహల్ (ఎండి జనరల్ మెడిసిన్), డాక్టర్ పి. క్రాంతి కుమార్ (ఎంఎస్ ఆర్థో), డాక్టర్ సాగరిక (ఎంఎస్ ఓబీజి), డాక్టర్ టి. అమరేందర్ రెడ్డి (డెంటల్), డాక్టర్ రాజేష్ (ఆప్తాల్మాలజిస్ట్), వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెట్టుకొమ్మ విరిగిపడి మహిళకు గాయాలు...



**ఆళ్లపల్లి మార్చి 20 (మనం న్యూస్):** చెట్టుకొమ్మ విరిగిపడి మహిళ కు తీవ్ర గాయాలు అయిన సంఘటన ఆళ్లపల్లి మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రాఘవాపురం గ్రామానికి చెందిన కొర్స సమ్మక్క మొక్కజొన్న చేను వద్దకు వెళ్లి వస్తున్న క్రమంలో ఒక్కసారిగా భారీ ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షానికి చెట్టు కిందికి పోయి నిలబడడం జరిగింద ని అదే క్రమంలో చెట్టు కొమ్మ విరిగి సమ్మక్క తలపై పడడంతో తీవ్రంగా గాయపడడం జరిగిందని తెలిపారు. వెంటనే సమ్మక్కను మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా వైద్య సిబ్బంది ఆమె తలకు తీవ్ర గాయం కావడంతో కుట్లు వేసి చికిత్స అందించారు. ప్రస్తుతం సమ్మక్క కు ఎటువంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతు, సంక్షేమ బడ్జెట్

**– రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**పాల్వంచ, మార్చి 20(మనం న్యూస్):** తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభలో శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతు వ్యవసాయ బడ్జెట్, అన్ని వర్గాల సంక్షేమ బడ్జెట్ అని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క శుక్రవారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టగా, బడ్జెట్లోని రంగాలకు కేటాయించిన బడ్జెట్ పై కొత్వాల స్పందించారు. బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి 23,179 కోట్లు కేటాయించి రైతుల సంక్షేమం పట్ల తమకున్న చిత్తశుద్ధిని చాటిందన్నారు. విద్యా రంగాన్ని సమూల మార్పులు తెచ్చే విధంగా 26,674 కోట్లు కేటాయించిందన్నారు. పంచాయతీ రాజ్ కు 33,688 కోట్లు, రోడ్లు భవనాల శాఖకు 12,789 కోట్లు, మున్సిపల్ శాఖకు 17,907 కోట్లు, గృహ నిర్మా శాఖకు 7,430 కోట్లు, వెనుకబడిన తరగతుల సంక్షేమానికి 12,511 కోట్లు, షెడ్యూల్ కులాల అభివృద్ధికి 11,784 కోట్లు, షెడ్యూల్ తెగల అభివృద్ధికి 7,937 కోట్లు, నీటి పారుదల శాఖకు 22,615 కోట్లు కేటాయించి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి బడ్జెట్ ప్రవేశ పెట్టిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుకై చిత్తశుద్ధితో పరిపాలన సాగిస్తున్నదని కొత్వాల అన్నారు.



# కొత్తగూడెం నుండి తిరుపతికి ప్రత్యేక రైలు ప్రవేశపెట్టాలి

**- బెల్గావి ఎక్స్ ప్రెస్ ను తక్షణమే పునరుద్ధరించాలి**
**- మణుగూరు టు కాజీపేట ప్యాసింజర్ రైలును తిరిగి నడపాలి**



**కొత్తగూడెం టౌన్ మార్చ్ 20 (మనం న్యూస్ ):** కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి భద్రాద్రి పుణ్యక్షేత్రం ప్రాంతమైన మణుగూరు కొత్తగూడెం నుండి తిరుపతికి ప్రత్యేక రైలు నడపాలని గతంలో రైల్వే అధికారులు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డ్ డ్రకక్ నెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్.. భద్రాచలం రోడ్ డివిజనల్ ఏరియా ఆఫీసర్ రాజేంద్ర ప్రసాద్ గారిని కలిసి శ్రీనివాస్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు రైల్వే సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి సమస్యలను వివరిస్తూ...గతంలో కరోనా నేపథ్యంలో రద్దుచేసిన బెల్గావి ఎక్స్ప్రెస్ ను మరియు మణుగూరు టు కాజీపేట ప్యాసింజర్ రైలును తక్షణమే ప్రజల రవాణా దయనందిన రోజువారి కార్యక్రమాలు సౌకర్యం కోసం తక్షణమే ప్రవేశపెట్టాలని విన్నవించారు. కొత్తగూడెం నడిబొడ్డున ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న ర రాజీవ్ పార్క్, ఎన్జీవోస్ కాలనీ, ప్రగతి మైదాన్ కువెళ్లే దారిలో... గత ఎన్నో ఏండ్లుగా ఉన్న నడక దారి మార్గాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని చెప్పారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు చాలా నత్తనడక నడుస్తున్నాయని అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు ప్రయాణికులకు సౌకర్యాలు పూర్తి స్థాయిలో కల్పించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ ఆకుల సుధాకర్, సుందర్ లాల్ కోరి, బ్యాండ్ వెంకటరమణ, మహంకాళి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పవిత్ర నెలలో మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

**చుంచుపల్లి,మార్చి 20(మనం న్యూస్) :** చుంచుపల్లి వెంకటేశ్వర కాలనీ లో మనసున్న వ్యక్తి చేసిన సేవ అందరి ప్రశంసలు అందుకుంటోంది. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి ఫక్రోద్దీన్ రంజాన్ నెలలో 30 రోజుల పాటు ఉపవాసాలు పాటిస్తూ కూడా మానవత్వాన్ని చాటుకున్నారు. కొత్తగూడెం రాజశేఖర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఒక రోగికి అత్యవసరంగా బి ప్లస్ రక్తం అవసరం ఉందని తెలిసిన వెంటనే స్పందించిన ఫక్రోద్దీన్ గారు ఆసుపత్రికి చేరుకుని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, “ఫక్రోద్దీన్ సేవ నిజంగా ఆదర్శనీయం. ఆయనలాగా ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి రక్తదానం చేస్తే ఎంతో మంది ప్రాణాలు కాపాడవచ్చు” అని తెలిపారు. మానవత్వం మతాలకు అతీతమని మరోసారి నిరూపించిన ఫక్రోద్దీన్ సేవను ప్రజలు అభినందిస్తున్నారు. ఇలాంటి మంచి మనసున్న రక్తదాతలు సమాజంలో మరింత పెరగాలని కోరుకుంటున్నారు.



# పాల్వంచలో అనూహ్యంగా వర్షం

**– ఉరుములు, మెరుపులు**
**– దంచి కొట్టిన వడగండ్ల వాన**

**పాల్వంచ, మార్చి 20(మనం న్యూస్):** వేసవితాపంతో ఆల్లాడుతున్న ప్రజలకు అనూహ్యంగా శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షం కొంత ఉపశమనాన్ని ఇచ్చింది. తొలుత ఉరుములు, మెరుపులతో ప్రారంభమైన వర్షం ఏకధాటిగా వడగండ్ల వానగా మారింది. వేసవి తాపానికి అల్లాడిన ప్రజలు వర్షం రాకతో కొంత ఊరట చెందారు.



# హ్యాండ్ బాల్ సౌత్ జోన్‌కు టీజీఎస్ డబ్ల్యు ఆర్ డి సి ( మహిళ) కొత్తగూడెం విద్యార్థులు



**పాల్వంచ, మార్చి 20(మనం న్యూస్):** తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల ( కొత్తగూడెం) విద్యార్థినులు హ్యాండ్ బాల్ సౌత్ జోన్ కు ఎంపికయ్యారు. యూనివర్సిటీ కొట్టాయం (కేరళ) లో 22 నుండి 26 వరకు జరగనున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ హ్యాండ్ బాల్ ఉమెన్ టోర్నమెంట్ కు కళాశాల విద్యార్థినులు బి మీనాక్షి, బి నందిని పి శ్రీలత, డి సాయి ప్రసన్న లు ఎంపికయ్యారు. 22 - 26 తారీకు వరకు జరిగే ఈ టోర్నమెంట్ లో పాల్గొనబోతున్నట్లు ప్రిన్సిపల్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా బోయిన ఝాన్సీ రాణి మాట్లాడుతూ.. ఇలాంటి మరెన్నో విజయాలు సాధించి, కళాశాలకు పేరు ప్రతిష్టలు తేవాలని విద్యార్థులను అభినందించారు.

# రహదారి ఆక్రమణకు పాల్పడితే చర్యలే : సర్కిల్ ఇన్స్పెక్టర్

**ప్రజా రవాణాకు ఇబ్బంది కలిగించద్దు**



**పాల్వంచ, మార్చి 20(మనం న్యూస్):** రహదారి ఆక్రమణకు పాల్పడితే చర్యలు తప్పవని పాల్వంచ సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి దమ్మపేట సెంటర్ నుండి శ్రీనివాస కాలనీ దుకాణ యజమానులకు పట్టణ పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. సీఐ సతీష్ మాట్లాడుతూ.. రోడ్డు ఆక్రమణలకు పాల్పడడం చట్ట వ్యతిరేకమన్నారు. ప్రమాదాల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో పాల్వంచ టౌన్ ఎస్సైలు టీ నాగరాజు, కే కళ్యాణి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఘనంగా ప్రపంచ సంతోష దినోత్సవ వేడుకలు

## –సుమారు 200 మందితో 'ఆనందోబ్రహ్మ హ్యాపీయెస్ట్ పర్సన్ చాలెంజర్స్ మేళా' నిర్వహణ

## – ఆనందం, శాంతి, ఆరోగ్యమే లక్ష్యమని నిర్వాహకుల పిలుపు



**ఖమ్మం. మార్చి 20(మనం న్యూస్):** ఖమ్మం పట్టణంలోని జడ్పీ మీటింగ్ హాల్లో శుక్రవారం ప్రపంచ సంతోష దినోత్సవం, తెలుగు శ్రీ పరాభవ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ లాఫ్టర్ యోగ నేషనల్ యూనివర్సిటీ, తెలంగాణ యోగ సంఘం, యాంటీ ఏజింగ్ హ్యాపీనెస్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఆనందోబ్రహ్మ హ్యాపీయెస్ట్ పర్సన్ చాలెంజర్స్ మేళా'కు సుమారు 200 మంది హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం 'బీపీ లేని హ్యాపీ తెలంగాణ – బీపీ లేని హ్యాపీ భారత్' అనే సందేశాన్ని సమాజంలో విస్తృతంగా చాటడం అని నిర్వాహకులు తెలిపారు. ఆధునిక జీవనశైలి, మానసిక ఒత్తిడి, ఆందోళనల మధ్య మనుషులు ఆనందాన్ని కోల్పోతున్న తరుణంలో, నవ్వు, యోగ, సానుకూల ఆలోచనల ద్వారా శారీరక–మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడమే ఈ మేళా లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మరికంటి వెంకట్, కేజీ టు పీజీ యోగ సిలబస్ పిల్ దాఖలు చేసిన హైకోర్టు అడ్వకేట్, హైదరాబాద్ లాఫ్టర్ యోగ నేషనల్ యూనివర్సిటీ వ్యవస్థాపకులు, మాట్లాడుతూ.. నేటి ప్రపంచం అశాంతి, అసంతృప్తి, ఆవేదనలతో నిండి ఉందన్నారు. మనుషుల మధ్య సంతోషం తగ్గిపోవడం, సహనం క్షీణించడం వల్లే సమాజంలో ఘర్షణలు, దేశాల మధ్య యుద్ధ వాతావరణాలు ఏర్పడుతున్నాయని వ్యాఖ్యానించారు. అలాంటి పరిస్థితుల్లో ఆనందం, నవ్వు, మానసిక ప్రశాంతతే శాంతికి మార్గమని ఆయన స్పష్టం చేశారు. ఈ హ్యాపీయెస్ట్ పర్సన్ చాలెంజర్స్ మేళా ద్వారా సమాజంలో శాంతి, సంతోషం, సానుకూలతను పెంపొందించవచ్చని మరికంటి వెంకట్ అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ ఇటువంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, వ్యక్తిగత ఆనందం నుంచి కుటుంబ సౌఖ్యం, అక్కడి నుంచి సమాజ శాంతి దిశగా ప్రయాణం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యోగ సంఘం కార్యదర్శి ఎస్.కే. కృష్ణబాబు, కల్లూరు శ్రీధరాచారి తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామ, మండల, జిల్లా కేంద్రాల స్థాయిలో చాలెంజర్సును నియమిస్తూ వారికి ప్రత్యేక సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారిలో ఉత్సాహం నెలకొనగా, సంతోషం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమనే నమ్మకాన్ని నిర్వాహకులు వ్యక్తం చేశారు. మొత్తంగా ప్రపంచ సంతోష దినోత్సవం, తెలుగు నూతన సంవత్సర సందర్భంగా నిర్వహించిన ఈ మేళా ఖమ్మం నగరంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆనందం, ఆరోగ్యం, శాంతి అనే మూడు మౌలిక విలువలను ఒకే వేదికపై ప్రజలకు చేరువ చేసిన ఈ కార్యక్రమం పాల్గొన్న వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

# ముస్లిం సమాజానికి రంజాన్ శుభాకాంక్షలు

## రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర



**ఖమ్మం, మార్చి 20(మనం న్యూస్):** రంజాన్ (ఈద్–ఉల్–ఫితర్–రమదాన్) పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ ముస్లిం సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దివ్య ఖురాన్ అవతరించిన పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు నియమనిష్ఠలతో ఉపవాస దీక్షలు చేసి పండుగను జరుపుకుంటున్నారని చెప్పారు.ప్రపంచంలోని ముస్లింలందరూ శ్రద్ధాసక్తులతో జరుపుకునే ఈ పండుగ వారికి అతి ముఖ్యమైనదని ఎంపీ రవిచంద్ర తన సందేశంలో పేర్కొన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముస్లింల భద్రత, సంక్షేమం,సముద్ధరణకు పలు పథకాలు,కార్యక్రమాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేశారన్నారు.కేసీఆర్ అన్ని ధర్మాలను సమదృష్టితో చూసే గొప్ప లౌకికవాది అని,ఆయన పదేళ్ల పాలనలో మత సామరస్యం వెల్లివిరిసి గంగా జమున సంస్కృతికి రాష్ట్రం నిలయంగా మారిందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన మహమూద్ అలీని ఎమ్మెల్సీతో ఉప ముఖ్యమంత్రిని చేసి ప్రధానమైన హోం మంత్రిత్వ శాఖ కేటాయించారని గుర్తు చేశారు.మైనారిటీలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు గురుకుల పాఠశాలలను పెద్ద సంఖ్యలో ప్రారంభించి ఇంగ్లీష్ మీడియంలో నాణ్యతా ప్రమాణాలతో విద్యనందించారని ఎంపీ వద్దిరాజు కొనియాడారు.అలాగే,బాల్య వివాహాలను నివారించడంలో భాగంగా అమ్మాయిల కోసం ప్రత్యేక గురుకులాలు ఏర్పాటు చేశారని, పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు లక్షా 116 రూపాయల చొప్పున ఉచితంగా అందించారన్నారు. విదేశాలలో ఉన్నత కోర్సులు చదువాలని ఆసక్తి కనబర్చే యువతకు విమాన టిక్కెటుతో పాటు 20లక్షల చొప్పున ఉపకార వేతనాలు అందజేయడం జరిగిందని ఎంపీ రవిచంద్ర వివరించారు.అనాథలైన పిల్లల కోసం నాంపల్లి రైల్వే స్టేషన్ సమీపాన 'అనీస్ ఉల్ గుర్బా'ఆశ్రమాన్ని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అధునాతన కట్టించారని చెప్పారు.అధునాతన ఇమాంలు,మౌజన్లకు 5వేల రూపాయల చొప్పున వేతనం ఇచ్చి కేసీఆర్ గౌరవించారని తెలిపారు.అజ్మీర్ హజ్రత్ ఖ్వాజా గరీబ్ నవాజ్ దర్గాకు ప్రతి ఏటా కేసీఆర్ చాదర్ సమర్పించే వారన్నారు.రంజాన్ సందర్భంగా పేద వర్గాల వారికి చీరలు, దుస్తులతో కూడిన 'తోఫా'ప్యాకెట్లు పంపిణీ చేసే వారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ఈ పండుగ సందర్భంగా ప్రార్థనా స్థలాలను మరమ్మత్తులు చేయించి ఆధునీకరించేందుకు కేసీఆర్ నిధులు మంజూరు చేసేవారన్నారు.ఎల్బీ స్టేడియంతో పాటుగా రాష్ట్రవ్యాప్తంగా ఇఫ్తార్ విందు లు ఘనంగా ఏర్పాటయ్యేవని ఎంపీ రవిచంద్ర తెలిపారు.మహ్మద్ ప్రవక్త ప్రవచించిన ప్రేమ, శాంతి, సత్యం,సహనం,దయ, కరుణ బోధనలు ఆనాడు, ఈనాడు, ఏనాటికైనా ప్రపంచ మానవాళికి ఆచరణీయం, అనుసరణీయమని ఆయన వివరించారు.ఈద్–ఉల్–ఫితర్ పండుగను కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య ప్రశాంతంగా జరుపుకోవాల్సిందిగా ఎంపీ వద్దిరాజు తెలంగాణ ముస్లిం సమాజాన్ని కోరారు.

# ముస్లీం సోదరుల పెద్ద పండుగ రంజాన్



**ఖమ్మం, మార్చి 20(మనం న్యూస్):** ముస్లీం సోదరుల పెద్ద పండుగ రంజాన్ అని, ఈ పండుగను ఆనందోత్సవాల నడుమ జరుపుకోవాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ, సుడా మాజీ చైర్మెన్ బచ్చు విజయ్, నగర అధ్యక్షులు పగడాల నాగరాజు అన్నారు. నగరంలోని త్రీ టౌన్ ప్రాంతంలో గల 32 వ డివిజన్ లో పార్టీ డివిజన్ అధ్యక్షులు నన్నే పఠాన్ అధ్యక్షతన జరిగిన రంజాన్ తోఫా కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన అతిథిగా పాల్గొని కోట్లను 50 మందికి పంపిణీ చేశారు. అనంతరం కృష్ణ మాట్లాడుతూ రంజాన్ పండుగ ఎంతో విశిష్ట మైనదని అన్నారు.ప్రతీ ఒక్కరూ మానవాళి సుఖశాంతులు కోసం ప్రార్థనలు చేయాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో నామవరపు సతీష్ తదితరులు పాల్గొన్నారు

# ఉమ్మడి జిల్లా వాసులకు నిరాశే...

**ఖమ్మం, మార్చి 20(మనం బ్యూరో):** రాష్ట్ర బడ్జెట్ ఉమ్మడి జిల్లాకు నిరాశే కలిగించింది. సీతారామ ప్రాజెక్టుకు ప్రత్యేక కేటాయింపులు లేకపోవడంతో ఈ ఏడాది కూడా పూర్తవుతుందన్న ఆశలు ఆవిరయ్యాయి. జిల్లా అవసరాలకు అనుగుణంగా బడ్జెట్ లేదని ప్రతిపక్షాలు పెదవి విరిచాయి. కాంగ్రెస్ మాత్రం జనరంజక బడ్జెట్‌గా అభివర్ణించింది.

ముగ్గురు మంత్రులున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాకు బడ్జెట్‌లో ఎన్నో కేటాయింపులు ఉంటాయని జిల్లా వాసులు భావించారు. అసెంబ్లీలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మాత్రం నిరాశే కలిగింది. విద్యారంగానికి అరకొరగా నిధులు కేటాయించారు. వ్యవసాయ రంగానికి కేటాయించిన కేటాయింపుల్లో ప్రత్యేకంగా సీతారామ ప్రాజెక్టును ప్రస్తావించలేదు. 2026 ఆగష్టు 15 నాటికి పూర్తి చేస్తామని గతంలో కాంగ్రెస్ మంత్రులు ప్రకటించినా ఆ మేరకు నిర్మాణం పూర్తయ్యే అవకాశాలు కనిపించడం లేదు. ఇప్పటికే ఖమ్మం మున్నేరుకిరువైపులా నిర్మిస్తున్న ఆర్‌వాల్ నిర్మాణం ఆగిపోయింది. దీనికి ప్రత్యేక కేటాయింపులు లేవు. ఖమ్మంలో మున్నేరుపై మరో వంతెన నిర్మించడానికి గత బడ్జెట్లో రూ.26 కోట్లు కేటాయించిన ప్రభుత్వం.. ఈ బడ్జెట్లో దాని ఊసే ఎత్తలేదు. దీంతో కొత్త బ్రిడ్జి నిర్మాణం ఇప్పట్లో లేదనే భావన స్పష్టమవుతోంది.

రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లాకు చెందిన వారు కావడం, కేబినెట్లో మరో ఇద్దరు మంత్రులు కూడా ఖమ్మం జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండడంతో ఎంతో మేలు జరుగుతుందని ఆశించిన జిల్లా ప్రజానీకాన్ని ఈ బడ్జెట్ పూర్తి నైరాశ్యంలో ముంచిందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రధాన రంగాలకు మొండి చేయి చూపారని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ అంతగా దృష్టి సారించలేదని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా విస్మరించిందని,బీసీలకు మరోసారి మోసం జరిగిందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు.

# ప్రధాన రంగాలకు మొండి చేయి

## –బడ్జెట్‌పై సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్



**ఖమ్మం, మార్చి 20(మనం న్యూస్):** రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రధాన రంగాలకు మొండి చేయి చూపారని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ అంతగా దృష్టి సారించలేదని ఆయన తెలిపారు. విద్య, వ్యవసాయ రంగానికి సంబంధించి ప్రతి యేటా కనీస పెరుగుదల –నమోదు కావాలని పెరిగిన ఖర్చుల నేపథ్యంలో ఇలా జరగాల్సి ఉన్నా అది జరగ లేదని ఆయన అన్నారు. వ్యవసాయ రంగానికి –సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు జరిగే పరిస్థితి కనిపించడం లేదని సురేష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పినట్లుగా సంక్షేమానికి పెద్దపీట వేస్తామని ఈ బడ్జెట్ తర్వాత ఖచ్చితంగా పింఛన్లు పెరుగుతాయని ప్రజలు ఆశించారని కానీ కేటాయింపులు చూస్తే పింఛన్ పెంపుదల లేదన్నారు. ఆర్టీసి, కాంట్రాక్ట్ కార్మికులు, అవుట్సోర్సింగ్ ఉద్యోగుల తదితర విషయాల్లో ఈ బడ్జెట్లో సరైన రీతిలో కేటాయింపులు లేవన్నారు. అంకెలు గొప్పగా చెప్పినా, పది శాతం పెరిగిందని చెప్పినా నమ్మశక్యంగా లేదన్నారు. రాష్ట్ర తలసరి ఆదాయం నాలుగు లక్షలు పైబడి చూపించారని కానీ అది వాస్తవానికి విరుద్ధంగా ఉందని సురేష్ తెలిపారు.

# ఉల్లాసంగా...ఉత్సాహంగా...

(మొదటి పేజీ తరువాయి)

చేకూర్చారు. యువత హృదయాలను గెలుచుకున్న హీరోయిన్ మీనాక్షి చౌదరి పాల్గొని అభిమానులను అలరించారు. వారి సందడి, అభిమానులతో సెల్ఫీలు, నవ్వులు కార్యక్రమాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చాయి. అదే విధంగా, సినీ గాయని సునీత తన మధుర గాత్రంతో, సినీ గేయాలతో సభను ఉర్రూతలూగించారు. ఆమె పాటలకు ప్రేక్షకులు కేరింతలు కొడుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. శ్రేయస్ వన్ సిటీ ప్రాజెక్ట్ ఆధునిక సదుపాయాలతో, నూతన జీవన విధానానికి తగిన విధంగా రూపుదిద్దుకుంటుందని నిర్వాహకులు శ్రేయాస్ శ్రీనివాస్ తెలిపారు. భవిష్యత్ నగర రూపకల్పనలో ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తానికి, ఈ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం ఖమ్మం నగరంలో ఒక ప్రత్యేకమైన సంబరంగా నిలిచింది. ఉత్సాహం, వినోదం, అభివృద్ధి అన్నీ కలిసిన ఈ వేడుక హాజరైన వారందరికీ చిరస్మరణీయ అనుభూతిని అందించింది.

# భద్రాద్రిలో విషాదం...

(మొదటి పేజీ తరువాయి)

ఒడ్డుకు చేరుకున్నారు. మిగిలిన ఐదుగురు గల్లంతయ్యారు. గల్లంతైన వారిని అభిరామ్, శ్రీకర్, తేజ, సతీష్, నవదీప్‌గా గుర్తించారు. ఇందులో అభిరామ్, శ్రీకర్ భద్రాచలం ప్రాంతానికి చెందినవారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు ప్రారంభించారు. ప్రత్యేక రిస్క్యూ బృందం కూడా మృతదేహాల కోసం గాలిస్తోంది. రాత్రి ఏడు గంటల సమయానికి ఇద్దరి మృతదేహాలు లభించాయి.

# తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మాణానికి డిజైన్లు సిద్ధం చేయాలి

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### తెలంగాణ పబ్లిక్ స్కూల్ లపై సంబంధిత అధికారులతో సమీక్షించిన కలెక్టర్

**ఖమ్మం, మార్చి20(మనం న్యూస్):** జిల్లా పరిధిలో ఎంపిక చేసిన 9 ప్రభుత్వ పాఠశాలలను తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ గా అభివృద్ధి చేసేందుకు డిజైన్స్ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి తెలంగాణ పబ్లిక్ స్కూల్ పై శుక్రవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 9 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ లలో ప్రస్తుత విద్యార్థుల సంఖ్య ఆధారంగా 1000, 800 మంది విద్యార్థులకు అవసరమైన తరగతి గదులను, మౌళిక వసతులు కల్పించేలా ప్రణాళిక చేయాలన్నారు. 9 పాఠశాలల లే ఔట్ లను పరిశీలించి జి+1 పద్ధతిలో అదనపు తరగతి గదులు, ల్యాబ్, కాంపౌండ్ వాల్ నిర్మాణం, సంప్, కిచెన్, వాష్ రూమ్, ఇతర మౌళిక వసతుల కల్పనకు ప్లాన్ ను సిద్ధం చేయాలన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ అభివృద్ధి కోసం నిధులు నాబార్డ్ నుంచి వస్తాయని, నాబార్డ్ గైడ్ లైన్స్ కు అనుగుణంగా పాఠశాలలను అభివృద్ధి చేయాలని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ డిజైన్, ఉపయోగించే సామాగ్రి మంచి క్వాలిటీతో ఉండాలని, డిప్యూటీ సీఎం ఈ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారని, ఈ అంశాన్ని అధికారులు గుర్తుంచుకోవాలని అన్నారు. పబ్లిక్ స్కూల్స్ లో ఎంట్రీ గేట్, పార్కింగ్ ఏరియా, వివిధ భవనాలకు వెళ్లేందుకు మార్గాలు, ల్యాండ్ స్కేపింగ్, ప్రీ స్కూల్ బ్లాక్, గ్రౌండ్, డైనింగ్ హాల్, కాంపౌండ్ వాల్ వంటి వివిధ అభివృద్ధి పనులతో కూడిన డిజైన్లు ప్రతి పాఠశాలకు రెండు నుంచి 3 వరకు అందించాలని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ డిజైన్ మాదిరిగా పబ్లిక్ స్కూల్స్ కు కామన్ డిజైన్ తయారు చేయాలని, ప్రతి పాఠశాలకు క్షేత్రస్థాయిలో అవసరమైన మేర చిన్న, చిన్న మార్పులు చేసుకునే ఆస్కారం ఉంటుందని,




ప్రతి తరగతి గదిలో మంచి వెలుతురు, గాలి వచ్చే విధంగా డిజైన్ చేయాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత మండలంకు సంబంధించిన ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పనులు పర్యవేక్షిస్తూ నాణ్యతలో ఎటువంటి రాజీ లేకుండా చూడాలని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 9 పబ్లిక్ స్కూల్స్ ను తహసిల్దార్ పరిశీలించి అవసరమైన ల్యాండ్ సర్వే చేయించి, అందుబాటులో ఉన్న పాఠశాల భూమి సరిహద్దులు ఫిక్స్ చేయాలని కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లా పరిధిలో గుర్తించిన 9 పాఠశాలకు స్పోరట్స్ గ్రౌండ్, టాయిలెట్స్, అదనపు తరగతి గదులు, ప్రీ ప్రైమరీ సెక్షన్ వంటి వసతులతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. 9 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ సంబంధించి అభివృద్ధి పనుల కోసం స్కెచ్ లేఔట్ ప్లాన్స్ ఫైనల్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. అనంతరం ఆర్కిటెక్చర్ రూపొందించిన పలు ప్రణాళికలను కలెక్టర్ పరిశీలించి తుది డిజైన్ తయారి కోసం పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని, విద్యా శాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సంబంధిత పాఠశాలల హెడ్మాస్టర్లు, పంచాయతీ రాజ్ ఎస్.ఈ. వెంకట్ రెడ్డి, ఈఈ మహేష్ బాబు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

### బాలల సదనంలో సంరక్షణ, ఆరోగ్య

# సేవలు సమగ్రంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### పిల్లలకు మౌళిక సదుపాయాలతో పాటు నాణ్యమైన పోషకాహారం అందించాలి

**స్థానిక బాల సదనంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, మార్చి 2(మనం బ్యూరో):** ప్రభుత్వ సంరక్షణలో ఉన్న ప్రతి చిన్నారి ఆరోగ్యంగా, ఆనందంగా ఎదగడం ప్రభుత్వ లక్ష్యమని, మంచి ఆరోగ్యం ఉన్నప్పుడే పిల్లలు చదువుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించి, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం నగరంలోని ఎన్.ఎస్.పి. రోడ్లోని బాలల సదనాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిసరాలలో తిరుగుతూ పరిశుభ్రత, మౌళిక వసతులు, పడక గదులు, బాత్రూములు, త్రాగునీటి సదుపాయం, వంటగది నిర్వహణ, తదితర అంశాలను పరిశీలించారు. వంటగదిలో తయారవుతున్న ఆహార పదార్థాల నాణ్యతను స్వయంగా చూసి, పిల్లలకు అందిస్తున్న అల్పాహారం, భోజనం కామన్ మెనూ ప్రకారం సరైన ప్రమాణాలతో అందుతున్నాయా అని తెలుసుకున్నారు. అన్నం, కూరలు, పప్పు, సాంబారు, గుడ్లు, చికెన్ వంటి పదార్థాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందికి సూచించారు. పిల్లలతో నేరుగా ముచ్చటించిన కలెక్టర్, భోజనం రుచిగా ఉందా, సమయానికి అందిస్తున్నారా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లల అభిప్రాయాలను వినడం ద్వారా సేవల మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శిశు సంరక్షణ కేంద్రంలో ఉన్న చంటి పిల్లల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేకంగా ఆరా తీసిన కలెక్టర్, చంటి పిల్లలపై నిరంతర వైద్య పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి చిన్నారి ఆరోగ్యం, పోషణ, భద్రతపై సిబ్బంది పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. దత్తత ప్రక్రియలో పిల్లలను దత్తత తీసుకోవాలనుకునే వారి వివరాలను క్షేత్ర స్థాయిలో సమగ్రంగా పరిశీలించి, చట్ట పరమైన విధానాలను ఖచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



మాట్లాడుతూ బాలల సదనాల్లో ఉన్న పిల్లలు మన కుటుంబ సభ్యుల్లాంటి వారని, వారికి అందించే ఆహారం పోషక విలువలతో కూడినదిగా, రుచికరంగా ఉండాలని అన్నారు. పరిశుభ్రత, ఆరోగ్య సేవలు, భద్రత అంశాల్లో ఎల్లప్పుడూ అత్యున్నత ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. బాలల సదనాల్లో ఉన్న ప్రతి చిన్నారి భవిష్యత్తు అమూల్యమైన సంపద అని వారి ఆరోగ్యం, పోషణ, విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం సిబ్బంది ముఖ్య బాధ్యతగా వ్యవరించాలని తెలిపారు. పిల్లలకు అందించే ఆహారం పోషక విలువలు సమృద్ధిగా ఉండేలా ప్రణాళికా బద్ధంగా ఉండాలని, సమయానికి వైద్య పరీక్షలు అందేలాగా చర్యలు చేపట్డాలని అన్నారు. పిల్లల సమగ్ర అభివృద్ధికి అవసరమైన మౌళిక సదుపాయాలు, పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ, అవసరమైన సేవలు తక్షణమే అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లలలో ఆత్మవిశ్వాసం పెంచే విధంగా విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించాలని అన్నారు. దత్తత ప్రక్రియలో పారదర్శకత అత్యంత ముఖ్యమని, అర్హత కలిగిన కుటుంబాలకు మాత్రమే చట్టపరమైన విధానాల ప్రకారం పిల్లలను దత్తత ఇవ్వాలని, ప్రతి దశలో బాలల హితం ప్రాధాన్యంగా ఉండే విధంగ బాలల సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఉత్తమ సేవలు అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత, జిల్లా శిశు సంరక్షణ అధికారిణి విష్ణు వందన, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# నాలుగో స్తంభానికే ద్రోహమా?

### –జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పోరాటానికి బీజేపీ అండ.

### – వెంటనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### – దీక్షా శిబిరంలో బీజేపీ రాష్ట్ర కోశాధికారి వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

**ఖమ్మం, మార్చి 20(మనం న్యూస్):** సమాజంలో ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా ఉంటూ, అహర్నిశలు శ్రమిస్తున్న జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. అర్హులైన జర్నలిస్టులందరికీ తక్షణమే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మంలో విలేకరులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు బీజేపీ పూర్తి మద్దతు ప్రకటించింది. శుక్రవారం ఈ దీక్షా శిబిరాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు సందర్శించి జర్నలిస్టుల పోరాటానికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరిని, స్థానిక మంత్రుల నిర్లక్ష్యాన్ని వారు తీవ్రంగా ఎండగట్టారు. అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలు గుప్పించిన కాంగ్రెస్ నాయకులు, గద్దెనెక్కాక ఏ వర్గాన్నీ దగా చేయకుండా వదిలిపెట్టలేదని విమర్శించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విలేకరులను మోసం చేయడం పాలకుల పతనానికి నాంది అని వారు హెచ్చరించారు. ముఖ్యంగా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుల తీరుపై బీజేపీ నేతలు తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే, తన సొంత డబ్బులతో ఇళ్లు నిర్మించి ఇస్తానని గొప్పలు చెప్పిన మంత్రి పొంగులేటి.. ఇప్పుడు ఆ మాటలను ఎందుకు నిలబెట్టుకోవడం లేదని నిలదీశారు. ఎస్సార్ గార్డెన్స్ (ఫంక్షన్ హాల్) వెనుక జర్నలిస్టుల కోసం గతంలో కేటాయించిన భూమిపై కొందరు పెద్దల కన్ను పడిందని, దాన్ని కబ్జా చేసే ఉద్దేశంతోనే పంపిణీలో ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు, ఈ న్యాయమైన సమస్యను పరిష్కరించాల్సింది పోయి, ఈ వ్యవహారంలో తనను లాగొద్దంటూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దాటవేత ధోరణి అవలంబించడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. అవినీతి, భూకబ్జాలతో వేల కోట్లు వెనకేసుకుంటున్న నాయకులు, సమాజం కోసం పనిచేసే విలేకరుల సొంతింటి కలను నెరవేర్చడంలో ఎందుకు వెనకడుగు వేస్తున్నారని బీజేపీ నేతలు ప్రశ్నించారు. ప్రభుత్వం కల్లబొల్లి మాటలు కట్టిపెట్టి, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసే ప్రక్రియను తక్షణమే వేగవంతం చేయాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విలేకరుల పక్షాన నిలబడి ఆందోళనలను తీవ్రతరం చేస్తామని, ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మందడపు సుబ్బారావు, రవి రాథోడ్, మంద సరస్వతి, మారుతినేని వీరభద్ర ప్రసాద్, గడిలా నరేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలిగా మలీదు హైమావతి

**ఖమ్మం, మార్చి 20(మనం న్యూస్):** జిల్లా రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూర్చేలా కీలక నిర్ణయం తీసుకున్నారు. మలీదు హైమావతిని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలిగా నియమించారు. ఈ సందర్భంగా హైమావతి మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తన ఎంపికకు సహకరించిన నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ప్రత్యేకంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పోంగులేటి శ్రీనివాసరెడ్డి లతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ, పువ్వాళ్ల దుర్గ ప్రసాద్, నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరపున గతంలో బల్లేపల్లి సర్పంచ్ గా, ఖమ్మం అర్బన్ మండలం జడ్పీటిసిగా పని చేశానని, కష్ట కాలంలో కూడా పార్టీ ని అంటిపెట్టుకుని ఉన్నామని తన భర్త 2వ వార్డు మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ గా మలీదు వెంకటేశ్వరరావు కొనసాగుతున్నారని ,తమ డివిజన్ తో పాటు కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ విజయం కోసం కృషి చేస్తామన్నారు మలీదు హైమావతి.జిల్లాలో పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేస్తామని హైమావతి స్పష్టం చేశారు.

